శివరహస్యాంతర్గత కాశీమాహాత్మ్యం

ఉగ్రాఖ్యే సప్తమాంశే – నవమోऽధ్యాయః

(తెలుగు అనువాదం)

|| శ్రీమహాగణపతయే నమః ||

|| శ్రీ సామ్బశివాయ నమః |||

|| శ్రీగురుభ్యో నమః ||

|| శ్రీ శివరహస్యం ||

|| ఉగ్రాఖ్యే సప్తమాంశే ||

(పూర్వభాగః)

|| నవమోఽధ్యాయః ||

श्रीशिव उवाच -

कथामन्यां प्रवक्ष्येऽहं श्रोत्रानन्दकरां पराम् ।
शृणु यत्नेन विमलामम्बिके पापहारिणीम् ॥ 1

శ్రీశివ ఉవాచ -

కథామన్యాం ప్రవక్ష్యేఽహం శ్రోత్రానన్దకరాం పరామ్ |
శృణు యత్నేన విమలామమ్బికే పాపహారిణీమ్ || 1 ||

కథాం, అన్యాం, ప్రవక్ష్యే, అహం, శ్రోత్రానన్దకరాం, పరామ్, శృణు, యత్నేన, విమలాం, అమ్బికే, పాపహారిణీమ్

"ఓ! అంబిక! నేను మరొక '**శ్రోత్రానందకరాం**' శ్రోత్రానందకరమైన, '**పరాం**' పరమమైన/ఉత్కృష్టమైన, '**విమలాం**' పవిత్రమైన '**పాపహారిణీం**' పాపాలని నాశనం చేసే శక్తిని కలిగిన '**కథాం**' కథని చెపుతున్నాను. దీనిని నువ్వు '**యత్నేన**' ప్రయత్నంతో శ్రద్ధగా '**శృణు**' విను" అని అంటున్నాడు శివుడు.

पुरा कश्चिद्द्विजाधीशः पूर्वजन्मतपोबलात् ।
काशीं सम्प्राप्य मामर्च्यमभ्यर्च्य विधिपूर्वकम् ॥ 2

పురా కశ్చిద్ద్విజాధీశః పూర్వజన్మతపోబలాత్ |
కాశీం సమ్ప్రాప్య మామర్చ్యమభ్యర్చ్య విధిపూర్వకమ్ || 2 ||

పురా, కశ్చిత్, ద్విజాధీశః, పూర్వజన్మతపోబలాత్, కాశీం, సమ్ప్రాప్య, మాం, అర్చ్యం, అభ్యర్చ్య, విధిపూర్వకమ్

'పురా' పూర్వం ఒక **'ద్విజాధీశః'** శ్రేష్ఠుడైన ద్విజుడు **'పూర్వజన్మతపోబలాత్'** పూర్వజన్మలలో చేసిన తపస్సు వలన **'కాశీం సమ్ప్రాప్య'** కాశికి చేరి అక్కడ **'మాం, అర్చ్యం'** అర్చించదగిన నన్ను (అంటే ఈశ్వరుణ్ణి) **'విధిపూర్వకమ్'** శాస్త్రము చెప్పిన నియమాలతో **'అభ్యర్చ్య'** పూజ చేసి ....

उषित्वैकं दिनं दीनः क्षुधार्तोऽस्तं गते रवौ ।
वीरेश्वरालये रम्ये निद्रां कर्तुं समाययौ ॥ 3

ఉషిత్వైకం దినం దీనః క్షుధార్తోఽస్తం గతే రవౌ |
వీరేశ్వరాలయే రమ్యే నిద్రాం కర్తుం సమాయయౌ || 3 ||

ఉషిత్వైకం, దినం, దీనః, క్షుధార్తః, అస్తం, గతే, రవౌ, వీరేశ్వరాలయే, రమ్యే, నిద్రాం, కర్తుం, సమాయయౌ

'దీనః' దీనుడైన ఆ ద్విజుడు, **'క్షుధార్తః'** ఆకలితో, **'ఉషిత్వా ఏకం దినం'** ఒక రోజు ఉండి **'రవౌ అస్తం గతే'** సూర్యాస్తమయం అయేసరికి **'రమ్యే'** రమ్యమైన **'వీరేశ్వరాలయే'** వీరేశ్వరాలయంలో **'నిద్రాం కర్తుం సమాయయౌ'** నిద్రించడానికి ఉపక్రమించాడు.

गत्वा तत्र मनोरम्ये रत्नस्तम्भविराजिते ।
नानामणिगणाकीर्णं ददर्श शिवमन्दिरम् ॥ 4

గత్వా తత్ర మనోరమ్యే రత్నస్తమ్భవిరాజితే |
నానామణిగణాకీర్ణం దదర్శ శివమన్దిరమ్ || 4 ||

గత్వా, తత్ర, మనోరమ్యే, రత్నస్తమ్భవిరాజితే, నానామణిగణాకీర్ణం, దదర్శ, శివమన్దిరమ్

అతడు **'తత్ర'** అక్కడ **'రత్నస్తమ్భవిరాజితే'** రత్నములతో నిర్మించిన స్తంభములతో శోభాయమానముగా **'నానామణిగణాకీర్ణం'** వివిధమణులతో పొదగబడి ప్రకాశిస్తున్న **'మనోరమ్యే'** మనోరమ్యమైన, రమణీయమైన **'శివమన్దిరమ్'** శివమందిరాన్ని **'దదర్శ'** చూసెను.

तत्र शैववरो दृष्टः कश्चिल्लिङ्गार्चनप्रियः ।
भस्मरुद्राक्षदिग्धाङ्गस्तेनैव वरवर्णिनि ॥ 5

తత్ర శైవవరో దృష్టః కశ్చిల్లిఙ్గార్చనప్రియః |
భస్మరుద్రాక్షదిగ్ధాఙ్గస్తేనైవ వరవర్ణిని || 5||

తత్ర, శైవవరః, దృష్టః, కశ్చిత్, లిఙ్గార్చనప్రియః, భస్మరుద్రాక్షదిగ్ధాఙ్గః, తేన, ఏవ, వరవర్ణిని

ఓ! **వరవర్ణిని!** **'తత్ర'** అక్కడ **'కశ్చిత్'** ఒకానొక, **'లిఙ్గార్చనప్రియః'** లింగార్చన పట్ల ప్రీతి ఉన్న, **'శైవవరః'** శివభక్తులలో శ్రేష్ఠుడు, **'భస్మరుద్రాక్షదిగ్ధాఙ్గః'** శరీరానికి భస్మము అలదుకుని రుద్రాక్షలని కూడా ధరించిన వాడు **'తేన ఏవ'** ఆ ద్విజాధీశునిచే **'దృష్టః'** చూడబడ్డాడు.

तं प्रणम्य महाशैवं कृताञ्जलिपुटो द्विजः ।
उवाच वचनं चारु हृद्यं शैवजनप्रियम् । 6

తం ప్రణమ్య మహాశైవం కృతాఞ్జలిపుటో ద్విజః |
ఉవాచ వచనం చారు హృద్యం శైవజనప్రియమ్ || 6 ||

తం, ప్రణమ్య, మహాశైవం, కృతాఞ్జలిపుటః, ద్విజః, ఉవాచ, వచనం, చారు, హృద్యం, శైవజనప్రియమ్

ఆ **'ద్విజః'** ద్విజాధీశుడు, అక్కడ ఉన్న **'తం', 'మహాశైవం'** ఆ మహాశివభక్తుని **'ప్రణమ్య'** నమస్కరించి **'చారు'** సుందరమైన **'హృద్యం'** మనోహరమైన, **'శైవజనప్రియమ్'** శివభక్తులకు ఇష్టమైన **'వచనం'** వాక్యములని **'ఉవాచ'** పలికెను.

ब्राह्मण उवाच -

विप्र शैववर श्रीमन् काशीवासरतानघ ।
काशीप्रभावः को वास्यां देवः पूज्योऽस्ति कः प्रभुः ॥ 7

బ్రాహ్మణ ఉవాచ-

విప్ర శైవవర శ్రీమన్ కాశీవాసరతానఘ |
కాశీప్రభావః కో వాస్యాం దేవః పూజ్యోఽస్తి కః ప్రభుః || 7 ||

విప్రశైవవర, శ్రీమన్, కాశీవాసరత అనఘ,కాశీప్రభావః, కః, వా, అస్యాం, దేవః, పూజ్యః, అస్తి, కః, ప్రభుః

'హే! విప్రశైవవర!' ఓ విప్రశ్రేష్టుడా **'శ్రీమన్!'** శ్రీమంతుడా! **'కాశీవాసరత!'** కాశీవాసంలో ఆసక్తి కలిగినవాడా! **'అనఘ!'** పాపరహితుడా! **'అస్యాం'** ఈ **'కాశీప్రభావః'** కాశీక్షేత్రము యొక్క మాహాత్మ్యం **'కః'** ఏమిటి **'వా?'** లేదా **'కః'** ఏ **'దేవః'** దేవుడు **'పూజ్యః'** పూజించదగినవాడు, మరియు **'కః'** ఎవరు **'ప్రభుః అస్తి'** ప్రభువు?

किमेतल्लिङ्गमाहात्म्यं किन्नामास्येश्वरस्य च ।
इदमेतन्मया पृष्टं विचार्य वद सादरम् ॥ 8

కిమేతల్లిఙ్గమాహాత్మ్యం కిన్నామాస్యేశ్వరస్య చ |
ఇదమేతన్మయా పృష్టం విచార్య వద సాదరమ్ || 8 ||

కిం, ఏతత్, లిఙ్గమాహాత్మ్యం, కిం, నామ, అస్య, ఈశ్వరస్య, చ, ఇదం, ఏతద్, మయా, పృష్టం, విచార్య, వద, సాదరమ్.

'ఏతత్ ' ఈ **'లిఙ్గమాహాత్మ్యం'** లింగము యొక్క మాహాత్మ్యం **'కిం'** ఏమిటి ? **'చ'** మరియు **'అస్య ఈశ్వరస్య'** ఈ ఈశ్వరునియొక్క **'నామ కిం'** పేరు ఏమిటి? **'ఇదం ఏతత్ '** ఇది **'మయా'** నా చేత **'పృష్టం'** అడగబడుతున్నది, కావున **'విచార్య'** బాగా ఆలోచించి **'వద సాదరమ్'** ఆదరభావంతో తెలియచేయు.

शैवद्विज उवाच -

इन्दीवरेश्वरं नाम लिङ्गं मङ्गलदायकम् ।
विश्वेश्वरात्मभूतं च सर्वपापभयापहम् ॥ 9

శైవద్విజ ఉవాచ -

ఇన్దీవరేశ్వరం నామ లిఙ్గం మఙ్గలదాయకమ్ |
విశ్వేశ్వరాత్మభూతం చ సర్వపాపభయాపహమ్ || 9 ||

ఇన్దీవరేశ్వరం, నామ, లిఙ్గం, మఙ్గలదాయకమ్, విశ్వేశ్వరాత్మభూతం, చ, సర్వపాపభయాపహమ్

అలా ద్విజాధీశుడు అడిగిన ప్రశ్నలకి ఆ శివభక్తుడు ఇలా చెపుతున్నాడు – “ **'ఇన్దీవరేశ్వరం నామ లిఙ్గం'** ఇందీవరేశ్వడు అనే పేరు కలిగిన ఆ లింగం **'మఙ్గలదాయకమ్'** మంగళాలని / శుభాలని ఇస్తుంది. ఈ లింగం **'విశ్వేశ్వరాత్మభూతం'** విశ్వేశ్వరుని ఆత్మస్వరూపం **'చ'** మరియు **'సర్వపాపభయాపహమ్'** సర్వ పాపములని, ఆ పాపముల వలన కలిగే భయాన్ని పోగొడుతుంది”.

पुरात्र विष्णुना घोरं तपस्तप्तमनेकधा ।
आब्रह्म कल्पमेकाङ्घ्रिस्थितः पञ्चाग्निमध्यगः ॥ 10

పురాత్ర విష్ణునా ఘోరం తపస్తప్తమనేకధా |
ఆబ్రహ్మ కల్పమేకాఙ్ఘ్రిస్థితః పఞ్చాగ్నిమధ్యగః || 10 ||

పురా, అత్ర, విష్ణునా, ఘోరం, తపః, తప్తం, అనేకధా, ఆబ్రహ్మకల్పం, ఏకాఙ్ఘ్రిస్థితః, పఞ్చాగ్నిమధ్యగః.

'పురా' పూర్వం ఒకప్పుడు **'అత్ర'** ఇక్కడ **'విష్ణునా'** విష్ణువు చేత **'ఏకాఙ్ఘ్రిస్థితః'** ఒక్క పాదం మీద నిలబడి **'పఞ్చాగ్నిమధ్యగః'** పంచ అగ్నులు చుట్టూ ఉండగా **'ఆబ్రహ్మకల్పం'** ఒక బ్రహ్మకల్పకాలం **'అనేకధా'** బహువిధములుగా **'ఘోరం'** ఘోరమైన **'తపః'** తపస్సు **'తప్తం'** చేయబడినది.

कुण्डमस्त्येकममलमत्र रम्यजलावृतम् ।
तज्जलस्नानमात्रेण नरो याति परां गतिम् ॥ 11

కుణ్డమస్త్యేకమమలమత్ర రమ్యజలావృతమ్ |
తజ్జలస్నానమాత్రేణ నరో యాతి పరాం గతిమ్ || 11 ||

కుణ్డం, అస్తి, ఏకం, అమలం, అత్ర, రమ్యజలావృతమ్, తత్, జలస్నానమాత్రేణ, నరః, యాతి, పరాం, గతిమ్

'అత్ర ' ఇక్కడ **'ఏకం'** ఒక **'అమలం'** శుద్ధము నిర్మలమైన **'రమ్యజలావృతమ్'** రమ్యమైన జలములతో నిండి ఉన్న **'కుణ్డం'** కుండము **'అస్తి'** ఉన్నది. **'తత్'** దాని **'జలస్నానమాత్రేణ'** జలములలో స్నానము చేసినంతమాత్రాన **'నరః'** మనుష్యులు **'యాతి పరాం గతిమ్'** ఉత్తమ స్థానం అనగా మోక్షాన్ని పొందుతారు.

पुरा द्विजाधमः कश्चिदस्मिन् कुण्डे मनोहरे ।
स्नानं कृत्वा महालिङ्गमिदं दृष्ट्वा प्रणम्य च ॥ 12

పురా ద్విజాధమః కశ్చిదస్మిన్ కుణ్డే మనోహరే |
స్నానం కృత్వా మహాలిఙ్గమిదం దృష్ట్వా ప్రణమ్య చ || 12 ||

పురా, ద్విజాధమః, కశ్చిత్, అస్మిన్, కుణ్డే, మనోహరే, స్నానం, కృత్వా, మహాలిఙ్గం, ఇదం, దృష్ట్వా, ప్రణమ్య, చ

'పురా' పూర్వం **'కశ్చిత్'** ఒకానొక **'ద్విజాధమః'** నీచమైన బ్రాహ్మణుడు, **'అస్మిన్'** ఈ యొక్క **'మనోహరే'** మనోహరమైన **'కుణ్డే'** కుండములో **'స్నానం'** స్నానము **'కృత్వా'** చేసి **'ఇదం'** ఈ యొక్క **'మహాలిఙ్గం'** మహాలింగాన్ని **'దృష్ట్వా'** చూసి **'చ'** మరియు **'ప్రణమ్య'** ప్రణామాలు చేసి.....

काशीं त्यक्त्वा स्वदेशाय ययौ स तदनन्तरम् ।
स्वदेशे ब्रह्महत्यादिपातकानि चकार च ॥ 13

కాశిం త్యక్త్వా స్వదేశాయ యయౌ స తదనన్తరమ్ |

స్వదేశే బ్రహ్మహత్యాదిపాతకాని చకార చ || 13 ||

కాశిం, త్యక్త్వా, స్వదేశాయ, యయౌ, సః, తదనన్తరమ్, స్వదేశే, బ్రహ్మహత్యాది, పాతకాని, చకార, చ

'**తదనన్తరమ్**' తరవాత 'సః' అతడు '**కాశిం**' కాశిని '**త్యక్త్వా**' విడిచి '**స్వదేశాయ**' తన ఊరికి '**యయౌ**' వెళ్ళిపోయాడు. అలా వెళ్ళినవాడు '**స్వదేశే**' తన ఊరిలో '**బ్రహ్మహత్యాది**' బ్రహ్మహత్య ఇత్యాది '**పాతకాని**' పాతకములను '**చకార** ' చేసాడు.

ततः कदाचित्सर्पेण दष्टो भूमौ पतन् द्विजः ।
काशीविश्वेश्वरेत्येवं वदन् प्राणान् मुमोच सः ॥ 14

తతః కదాచిత్సర్పేణ దష్టో భూమౌ పతన్ ద్విజః |

కాశివిశ్వేశ్వరేత్యేవం వదన్ ప్రాణాన్ ముమోచ సః || 14 ||

తతః, కదాచిత్, సర్పేణ, దష్టః, భూమౌ, పతన్, ద్విజః, కాశివిశ్వేశ్వర, ఇతి, ఏవం, వదన్, ప్రాణాన్, ముమోచ, సః

'**సః ద్విజః**' ఆ ద్విజధముడు '**తతః**' అక్కడ '**కదాచిత్**' ఒకప్పుడు '**సర్పేణ**' సర్పముచేత '**దష్టః**' కాటువేయబడి '**భూమౌ పతన్**' భూమిమీద పడుతూ (క్రిందపడుతూ) '**కాశివిశ్వేశ్వర**' ఓ! కాశివిశ్వేశ్వరా! '**ఇతి ఏవం వదన్**' అని/ఉచ్చరిస్తూ '**ప్రాణాన్**' ప్రాణములను '**ముమోచ**' విడిచెను (మరణించెను).

ततो यमभटाः क्रूरा बध्वा निन्युर्यमान्तिकम् ।
तं दृष्ट्वा शमनः क्रूरश्चित्रगुप्तमुवाच च ॥ 15

తతో యమభటాః క్రూరా బధ్వా నిన్యుర్యమాన్తికమ్ |

తం దృష్ట్వా శమనః క్రూరశ్చిత్రగుప్తమువాచ చ || 15 ||

తతః, యమభటాః, క్రూరాః, బధ్వా, నిన్యుః, యమాన్తికమ్, తం, దృష్ట్వా, శమనః, క్రూరః, చిత్రగుప్తం, ఉవాచ, చ

'**తతః**' అప్పుడు '**క్రూరాః**' క్రూరులైన '**యమభటాః**' యమభటులు '**తం**' ఆ ద్విజాధముణ్ణి '**బధ్వా**' బంధించి '**యమాన్తికమ్**' యముని దగ్గరకి '**నిన్యుః**' తీసుకువెళ్ళారు. '**తం**' అతణ్ణి అంటే ఆ ద్విజాధముణ్ణి '**దృష్ట్వా**' చూసి '**క్రూరః**' న్యాయనిష్ఠుడైన '**శమనః**' యమధర్మరాజు '**చిత్రగుప్తం**' చిత్రగుప్తునితో '**చ ఉవాచ**' పలికెను.

यम उवाच -
अनेन किं कृतं पुण्यं दुष्कृतं वा विचारय ।
कृतपापानुरोधेन दण्डनीयः प्रयत्नतः ॥ 16

యమ ఉవాచ -

అనేన కిం కృతం పుణ్యం దుష్కృతం వా విచారయ |

కృతపాపానురోధేన దణ్డనీయః ప్రయత్నతః || 16 ||

అనేన, కిం, కృతం, పుణ్యం, దుష్కృతం, వా, విచారయ, కృతపాపానురోధేన, దణ్డనీయః, ప్రయత్నతః

'అనేన' ఇతనిచే **'కిం'** ఏ **'పుణ్యం'** పుణ్యము **'వా'** లేదా **'దుష్కృతం'** పాపకర్మ **'కృతం'** చేయబడినదో **'విచారయ'** వివరించు. **'కృతపాపానురోధేన'** చేసిన పాపములను అనుసరించి **'ప్రయత్నతః'** ప్రయత్నపూర్వకముగా **'దణ్డనీయః'** మనచేత దండించదగినవాడు అవుతాడు.

इति तद्वचनं श्रुत्वा चित्रगुप्तो विचक्षणः ।
पूर्वं तत्कृतपापानि जगाद शमनं प्रति ॥ 17

ఇతి తద్వచనం శృత్వా చిత్రగుప్తో విచక్షణః |
పూర్వం తత్కృతపాపాని జగాద శమనం ప్రతి || 17 ||

ఇతి, తత్, వచనం, శృత్వా, చిత్రగుప్తః, విచక్షణః, పూర్వం, తత్, కృత, పాపాని, జగాద, శమనం, ప్రతి

'ఇతి' అని **'తత్ వచనం శృత్వా'** ఆ మాటలని విని **'విచక్షణః'** విచక్షణకలిగిన, చతురుడైన, కుశలుడైన **'చిత్రగుప్తః'** చిత్రగుప్తుడు **'పూర్వం'** పూర్వము **'తత్ కృత పాపాని'** అతడు చేసిన పాపాలని **'శమనం ప్రతి'** యమునికి **'జగాద'** చెప్పెను.

ततो वीरेशकुण्डस्य स्नानं वीरेशदर्शनम् ।
वीरेश(विश्वेश)काशीस्मरणं जगाद मृतिकालिकम् ॥ 18

తతో వీరేశకుణ్డస్య స్నానం వీరేశదర్శనమ్ |
వీరేశకాశీస్మరణం జగాద మృతికాలికమ్ || 18 ||

తతః, వీరేశకుణ్డస్య, స్నానం, వీరేశదర్శనమ్, వీరేశకాశీస్మరణం, జగాద, మృతికాలికమ్

'తతః' అప్పుడు చిత్రగుప్తుడు **'వీరేశకుణ్డస్య స్నానం'** వీరేశకుణ్డములో చేసిన స్నాన వృత్తాంతము **'వీరేశదర్శనమ్'** వీరేశుని దర్శన వృత్తాంతము మరియు **'మృతికాలికమ్'** మరణసమయములో ఆ ద్విజాధముడు చేసిన **'వీరేశకాశీస్మరణం'** వీరేశ్వరునిస్మరణం కాశీస్మరణము గురించి **'జగాద'** చెప్పెను.

वीरेशदर्शनादीनि स्मृत्वा कालस्ततः परम् ।
प्रदक्षिणीकृत्य विप्रं दण्डवत्प्रणिपत्य च ॥ 19

వీరేశదర్శనాదీని స్మృత్వా కాలస్తతః పరమ్ |
ప్రదక్షిణీకృత్య విప్రం దణ్డవత్ప్రణిపత్య చ || 19 ||

వీరేశదర్శనాదీని, స్మృత్వా, కాలః, తతః, పరమ్, ప్రదక్షిణీకృత్య, విప్రం, దణ్డవత్, ప్రణిపత్య, చ

'కాలః' యముడు **'వీరేశదర్శనాదీని'** వీరేశదర్శనము ఇత్యాది విషయాలను **'స్మృత్వా'** స్మరించి / తలచుకుని **'తతః పరమ్'** అటుతరవాత **'విప్రం'** ఆ ద్విజాధమునికి **'ప్రదక్షిణీకృత్య'** ప్రదక్షిణ చేసి **'చ'** మరియు **'దణ్డవత్'** సాష్టాంగ **'ప్రణిపత్య'** ప్రణామము చేసి .....

अमूल्यरत्नखचितस्वासने विमले शुभे ।
उपवेश्यार्घ्यपाद्याद्यैरर्चयामास सादरम् ॥ 20

అమూల్యరత్నఖచితస్వాసనే విమలే శుభే |

ఉపవేశ్యార్ఘ్యపాద్యాద్యైరర్చయామాస సాదరమ్ || 20 ||

అమూల్యరత్నఖచితస్వాసనే, విమలే, శుభే, ఉపవేశ్య, అర్ఘ్యపాద్యాద్యైః, అర్చయామాస, సాదరమ్

'విమలే' శుద్ధమైన నిర్మలమైన **'శుభే'** మంగళకరమైన **'అమూల్యరత్నఖచితస్వాసనే'** అమూల్యమైన రత్నములతో పొదగబడిన ఆసనంపై **'ఉపవేశ్య'** కూర్చోపెట్టి **'సాదరమ్'** ఆదరంగా శ్రద్ధగా **'అర్ఘ్యపాద్యాద్యైః'** అర్ఘ్యం పాద్యం ఇత్యాదులతో **'అర్చయామాస'** పూజించాడు.

ततो यमसभासद्भिरर्चितः सकलैरपि ।
पूजितो यमभृत्यैश्च चित्रगुप्तेन चार्चितः ॥ 21

తతో యమసభాసద్భిరర్చితః సకలైరపి |

పూజితో యమభృత్యైశ్చ చిత్రగుప్తేన చార్చితః || 21 ||

తతః, యమసభాసద్భిః, అర్చితః, సకలైః, అపి, పూజితః, యమభృత్యైః, చ, చిత్రగుప్తేన, చ, అర్చితః

'తతః' అప్పుడు ఆ ద్విజాధముడు **'యమసభాసద్భిః'** యమసభలో ఉన్న **'సకలైః'** అందరిచేత **'అపి'** కూడా **'అర్చితః'** పూజింపబడ్డాడు. **'యమభృత్యైః'** యముని సేవకుల చేత **'చ'** కూడా **'అర్చితః'** అర్చింపబడ్డాడు **'చిత్రగుప్తేన'** చిత్రగుప్తుని చేత **'చ'** కూడా **'అర్చితః'** అర్చింపబడ్డాడు.

इन्द्रलोकं ययौ तत्र देवेन्द्रेणापि पूजितः ।
ततो विमानमारुह्य ब्रह्मलोकं जगाम सः ॥ 22

ఇన్ద్రలోకం యయౌ తత్ర దేవేన్ద్రేణాపి పూజితః |

తతో విమానమారుహ్య బ్రహ్మలోకం జగామ సః || 22 ||

ఇన్ద్రలోకం, యయౌ, తత్ర, దేవేన్ద్రేణ, అపి, పూజితః, తతః, విమానం, ఆరుహ్య, బ్రహ్మలోకం, జగామ, సః

'సః' అతడు (ఆ ద్విజాధముడు) **'ఇన్ద్రలోకం'** ఇన్ద్రలోకానికి **'యయౌ'** వెళ్ళెను. **'తత్ర'** అక్కడ **'దేవేన్ద్రేణ'** దేవేంద్రుడుకి చేత **'అపి'** కూడా **'పూజితః'** పూజింపబడెను. **'తతః'** తరవాత అతడు **'విమానం ఆరుహ్య'** విమానాన్ని ఎక్కి **'బ్రహ్మలోకం'** బ్రహ్మలోకానికి **'జగామ'** వెళ్ళెను.

तमागतं समालोक्य ब्रह्मा तत्वविदां वरः ।
स सभायां समुत्थाय दण्डवत्प्रणिपत्य च ॥ 23

తమాగతం సమాలోక్య బ్రహ్మా తత్త్వవిదాం వరః |

స సభాయాం సముత్థాయ దణ్డవత్ప్రణిపత్య చ || 23 ||

తం, ఆగతం, సమాలోక్య, బ్రహ్మా, తత్త్వవిదాం, వరః, సః, సభాయాం, సముత్థాయ, దణ్డవత్, ప్రణిపత్య, చ

'తత్త్వవిదాం' జ్ఞానులలో **'వరః'** శ్రేష్టుడైన **'బ్రహ్మా'** బ్రహ్మాదేవుడు **'ఆగతం'** వచ్చిన **'తం'** అతణ్ణి (ఆ ద్విజాధముణ్ణి) **'సమాలోక్య'** బాగాచూసి, **'సః'** ఆయన (బ్రహ్మా) **'సభాయాం'** సభనుంచి **'సముత్థాయ'** లేచి **'దణ్డవత్ ప్రణిపత్య చ'** మరియు సాష్టాంగప్రణామము చేసెను.

स्फुरद्रत्नासने रम्ये भक्तिश्रद्धासमन्वितः ।
उपवेश्य द्विजं सम्यगर्चयामास सादरम् ॥ 24

స్ఫురద్రత్నాసనే రమ్యే భక్తిశ్రద్ధాసమన్వితః |
ఉపవేశ్య ద్విజం సమ్యగర్చయామాస సాదరమ్ || 24 ||

స్ఫురద్రత్నాసనే, రమ్యే, భక్తిశ్రద్ధాసమన్వితః, ఉపవేశ్య, ద్విజం, సమ్యక్, అర్చయామాస, సాదరమ్
'భక్తిశ్రద్ధాసమన్వితః' భక్తిశ్రద్ధలతో **'రమ్యే'** రమ్యమైన మనోహరమైన **'స్ఫురద్రత్నాసనే'** రత్నమయమైన ఆసనముపైన **'ద్విజం'** ఆ ద్విజుణ్ణి **'ఉపవేశ్య'** కూర్చోపెట్టి **'సమ్యక్'** బాగా **'సాదరమ్'** ఆదరముతో **'అర్చయామాస'** పూజించెను.

ततो ब्रह्मसभासद्भिर्विनीतैर्नतकन्धरैः।
पृष्टः कोऽयमिति प्रीत्या बभाषे स वचस्तदा ॥ 25

తతో బ్రహ్మసభాసద్భిర్వినీతైర్నతకన్ధరైః |
పృష్టః కోఽయమితి ప్రీత్యా బభాషే స వచస్తదా || 25 ||

తతః, బ్రహ్మసభాసద్భిః, వినీతైః, నతకన్ధరైః, పృష్టః, కః, అయం, ఇతి, ప్రీత్యా, బభాషే, సః, వచః, తదా
'తతః' తరవాత **'వినీతైః'** వినమ్రులైన **'నతకన్ధరైః'** తలలువంచినమస్కరిస్తున్న **'బ్రహ్మసభాసద్భిః'** బ్రహ్మసభలో ఉన్నవారు **'అయం కః'** ఇతను ఎవరు? **'ఇతి'** అని బ్రహ్మగారిని **'ప్రీత్యా పృష్టః'** ఆదరముగా ప్రశ్నించారు. **'తదా'** అప్పుడు బ్రహ్మగారు **'వచః బభాషే'** విషయము చెపుతున్నాడు ...

ब्रह्मोवाच -

अनेन काशी दृष्टास्ति विश्वेशः पूजितः पुरा ।
स्नानं वीरेशकुण्डेऽपि वीरेशो वीक्षितो मुदा ॥ 26

బ్రహ్మోవాచ -

అనేన కాశీ దృష్టాస్తి విశ్వేశః పూజితః పురా |
స్నానం వీరేశకుణ్డేఽపి వీరేశో వీక్షితో ముదా || 26 ||

అనేన, కాశీ, దృష్టా, అస్తి, విశ్వేశః, పూజితః, పురా, స్నానం, వీరేశకుణ్డే, అపి, వీరేశః, వీక్షితః, ముదా
'పురా' పూర్వం **'అనేన'** ఇతని చేత **'కాశీ'** కాశీ **'దృష్టా అస్తి'** చూడబడినది, మరియు **'విశ్వేశః'** విశ్వేశ్వరుడు **'పూజితః'** పూజింప బడినాడు. **'వీరేశకుణ్డే'** వీరేశకుణ్డములో స్నానం చేయడం **'అపి'** మరియు **'ముదా'** ఆనందములో **'వీరేశః'** వీరేశ్వరుని **'వీక్షితః'** చూడడం జరిగినది అని వివరించాడు బ్రహ్మగారు.

अन्तकाले स्मृता काशी वीरेशोऽपि स्मृतः पुरा ।
यमेन पूजितः सम्यगिन्द्रेण च मयाप्ययम् ॥ 27

అన్తకాలే స్మృతా కాశీ వీరేశోఽపి స్మృతః పురా |
యమేన పూజితః సమ్యగిన్ద్రేణ చ మయాప్యయమ్ || 27 ||

అన్తకాలే, స్మృతా, కాశీ, వీరేశః, అపి, స్మృతః, పురా, యమేన, పూజితః, సమ్యక్, ఇన్ద్రేణ, చ, మయా, అపి, అయమ్

'**అయమ్**' ఇతడు '**అన్తకాలే**' ప్రాణం పోయే ముందు ' **కాశీ**' కాశిని '**స్మృతా**' స్మరించాడు. '**వీరేశః**' వీరేశ్వరుని '**అపి**' కూడా '**పురా**' పూర్వము '**స్మృతః**' స్మరించాడు. '**అయమ్**' ఇతడు '**యమేన**' యముని చేత '**ఇన్ద్రేణ**' ఇంద్రుని చేత '**చ**' మరియు '**మయా**' నా చేత '**అపి**' కూడా '**సమ్యక్**' బాగా '**పూజితః**' పూజింపబడ్డాడు.

अशीतियुगपर्यन्तं देवमानेन सर्वदा ।
पूजितोऽत्र मया सम्यक् प्रत्यहं निवसिष्यति ।। 28

అశీతియుగపర్యన్తం దేవమానేన సర్వదా |
పూజితోత్ర మయా సమ్యక్ ప్రత్యహం నివసిష్యతి ||28 ||

అశీతియుగపర్యన్తం, దేవమానేన, సర్వదా, పూజితః, అత్ర, మయా, సమ్యక్, ప్రత్యహం, నివసిష్యతి

'**దేవమానేన**' దేవతల గణనని అనుసరించి '**అశీతియుగపర్యన్తం**' యనభైయుగాలకాలం '**సర్వదా**' అంతా ఈ ద్విజాధముడు '**ప్రత్యహం**' ప్రతిరోజు '**మయా**' నా చేత '**సమ్యక్**' బాగా/యథావిధినా '**పూజితః**' పూజింపబడుతూ '**అత్ర**' ఇక్కడే '**నివసిష్యతి**' ఉంటాడు.

ततः परमयं विप्रो भूमाववतरिष्यति ।
वेदशास्त्राण्यधीत्यैव महदैश्वर्यसंयुतः ।। 29

తతః పరమయం విప్రో భూమావవతరిష్యతి |
వేదశాస్త్రాణ్యధీత్యైవ మహదైశ్వర్యసంయుతః || 29 ||

తతః, పరం, అయం, విప్రః, భూమౌ, అవతరిష్యతి, వేదశాస్త్రాణి, అధీత్య, ఏవ, మహదైశ్వర్యసంయుతః

'**తతః పరం**' దాని తరవాత '**అయం**' ఈ విప్రుడు '**భూమౌ అవతరిష్యతి**' భూలోకంలో పుడతాడు. '**మహదైశ్వర్యసంయుతః**' పుట్టుకతోనే ఐశ్వర్య సంపన్నుడు అవుతాడు. '**వేదశాస్త్రాణి**' వేదమును శాస్త్రములను '**అధీత్య ఏవ**' అధ్యయనం చేసే అవతరిస్తాడు.

तत्वज्ञानं परं प्राप्य ततः काशीं गमिष्यति ।
काश्यां न्यायार्जितैर्वित्तैस्तर्पयित्वा सुरान्द्विजान् ।। 30

తత్వజ్ఞానం పరం ప్రాప్య తతః కాశీం గమిష్యతి |
కాశ్యాం న్యాయార్జితైర్విత్తైస్తర్పయిత్వా సురాన్ద్విజాన్ || 30 ||

తత్వజ్ఞానం, పరం, ప్రాప్య, తతః, కాశీం, గమిష్యతి, కాశ్యాం, న్యాయార్జితైః, విత్తైః, తర్పయిత్వా సురాన్, ద్విజాన్

'**పరం**' శ్రేష్ఠమైన '**తత్వజ్ఞానం**' తత్వజ్ఞానాన్ని '**ప్రాప్య**' పొంది '**తతః**' తరవాత అతడు '**కాశీం**' కాశికి '**గమిష్యతి**' వెళతాడు. '**కాశ్యాం**' కాశిలో '**న్యాయార్జితైః**' న్యాయముగా సంపాదించిన '**విత్తైః**' సంపదతో '**సురాన్**' దేవతలను '**ద్విజాన్**' బ్రాహ్మణులను '**తర్పయిత్వా**' సంతుష్టులని చేసి......

ततः सर्वं परित्यज्य निराहारो जितेन्द्रियः ।
पञ्चाग्निमध्ये नियतं लिङ्गपूजापरायणः ॥ 31

తతః సర్వం పరిత్యజ్య నిరాహారో జితేన్ద్రియః |
పఞ్చాగ్నిమధ్యే నియతం లిఙ్గపూజాపరాయణః || 31 ||

తతః, సర్వం, పరిత్యజ్య, నిరాహారః, జితేన్ద్రియః, పఞ్చాగ్నిమధ్యే, నియతం, లిఙ్గపూజాపరాయణః

'**తతః**' తరవాత '**సర్వం**' అన్నీ '**పరిత్యజ్య**' పరిత్యజించి, '**నిరాహారః**' ఉపవసిస్తూ '**జితేన్ద్రియః**' జితేన్ద్రియుడై '**నియతం**' అదేపనిగా '**పఞ్చాగ్నిమధ్యే**' పంచఅగ్నులమధ్య ఉంటూ '**లిఙ్గపూజాపరాయణః**' లిఙ్గపూజాపరాయణుడై సాధన చేస్తాడు.

एकेनैवाङ्घ्रिणा स्थित्वा मौनेन नियमी व्रती ।
षट्कोटियुगपर्यन्तं तपश्चर्यां करिष्यति ॥ 32

ఏకేనైవాఙ్ఘ్రిణా స్థిత్వా మౌనేన నియమీ వ్రతీ |
షట్కోటియుగపర్యన్తం తపశ్చర్యాం కరిష్యతి || 32 ||

ఏకేన, ఏవ, అఙ్ఘ్రిణా, స్థిత్వా, మౌనేన, నియమీ, వ్రతీ, షట్కోటియుగపర్యన్తం, తపశ్చర్యాం, కరిష్యతి

'**నియమీ**' నియమబద్ధుడై '**వ్రతీ**' వ్రతములను ఆచరిస్తూ '**మౌనేన**' మౌనముగా '**ఏకేన ఏవ**' ఒక్కటే '**అఙ్ఘ్రిణా**' పాదముమీద '**స్థిత్వా**' నిలబడి '**షట్కోటియుగపర్యన్తం**' ఆరుకోట్లయుగాల కాలం '**తపశ్చర్యాం**' తపస్సుని '**కరిష్యతి**' ఆచరిస్తాడు.

ततः शिवप्रसादेन शिवाङ्कमधिरुह्य च ।
शैवं पञ्चाक्षरं लब्ध्वा शुद्धो मुक्तिं भजिष्यति ॥ 33

తతః శివప్రసాదేన శివాఙ్కమధిరుహ్య చ |
శైవం పఞ్చాక్షరం లబ్ధ్వా శుద్ధో ముక్తిం భజిష్యతి || 33 ||

తతః, శివప్రసాదేన, శివాఙ్కం, అధిరుహ్య, చ, శైవం, పఞ్చాక్షరం, లబ్ధ్వా, శుద్ధః, ముక్తిం, భజిష్యతి

'**తతః**' తరవాత '**శుద్ధః**' శుద్ధుడై '**శివప్రసాదేన**' శివానుగ్రహం చేత '**శివాఙ్కం**' శివునితొడపై '**అధిరుహ్య**' ఎక్కి '**శైవం**' శివసంబధమైన '**పఞ్చాక్షరం**' పఞ్చాక్షరాన్ని '**లబ్ధ్వా**' ఉపదేశపూర్వకంగా పొంది '**ముక్తిం**' ముక్తిని '**భజిష్యతి**' పొందుతాడు.

इति तद्वचनं श्रुत्वा सर्वे ब्रह्मसभासदः ।
तस्मै प्रणम्य विधिवत्पूजां चक्रुर्यथोचितम् ॥ 34

ఇతి తద్వచనం శృత్వా సర్వే బ్రహ్మసభాసదః |
తస్మై ప్రణమ్య విధివత్పూజాం చక్రుర్యథోచితమ్ || 34 ||

ఇతి, తద్వచనం, శృత్వా, సర్వే, బ్రహ్మసభాసదః, తస్మై, ప్రణమ్య, విధివత్, పూజాం, చక్రుః, యథా, ఉచితమ్

'ఇతి' అని **'తద్వచనం'** ఆ వివరణని **'శృత్వా'** విని **'సర్వే బ్రహ్మసభాసదః'** అక్కడ బ్రహ్మసభలో వారందరూ **'తస్మై'** అతనికి **'విధివత్'** యథావిధిగా **'ప్రణమ్య'** నమస్కరించి **'యథా ఉచితమ్'** ఉచితముగా **'పూజాం చక్రుః'** పూజించారు.

तदन्यापि कथा तेन तदैवोक्ता मुदावहा ।
अत्याश्चर्यकरा श्राव्या पृष्टस्तैरेव तान्प्रति ॥ 35

తదన్యాపి కథా తేన తదైవోక్తా ముదావహా |
అత్యాశ్చర్యకరా శ్రావ్యా పృష్టస్తైరేవ తాన్ప్రతి || 35 ||

తత్, అన్యా, అపి, కథా, తేన, తదా, ఏవ, ఉక్తా, ముదావహా, అత్యాశ్చర్యకరా, శ్రావ్యా, పృష్టః, తైః, ఏవ, తాన్, ప్రతి

'తైః ఏవ' వారి చేత **'పృష్టః'** అడగబడిన **'తాన్ ప్రతి'** వారిని ఉద్దేశించి **'తేన'** బ్రహ్మచేత **'తత్'** ఆ **'అన్యా'** వేరేది **'ముదావహా'** ఆనందకారిణి అయిన **'అపి'** మరియు **'అత్యాశ్చర్యకరా'** మిక్కిలి ఆశ్చర్యకరమైన **'శ్రావ్యా'** వినివలసిన **'కథా'** కథని **'తదా ఏవ'** అప్పుడు **'ఉక్తా'** చెప్పబడినది.

ब्रह्मोवाच -
वीरेश्वरे पुरा कश्चिच्छैवः शिवजनप्रियः ।
लिङ्गार्चनरतो नित्यं शान्तो विजितमानसः ॥ 36

బ్రహ్మోవాచ -
వీరేశ్వరే పురా కశ్చిచ్ఛైవః శివజనప్రియః |
లిఙ్గార్చనరతో నిత్యం శాన్తో విజితమానసః || 36 ||

బ్రహ్మోవాచ - వీరేశ్వరే, పురా, కశ్చిత్, శైవః, శివజనప్రియః, లిఙ్గార్చనరతః, నిత్యం, శాన్తః, విజితమానసః

బ్రహ్మదేవుడు చెపుతున్నాడు...'పురా' ఒకప్పుడు **'వీరేశ్వరే'** వీరేశ్వర-ఆలయంలో **'కశ్చిత్'** ఒకానొక **'శివజనప్రియః'** శివభక్తులకు పియమైనవాడు **'నిత్యం'** సర్వదా **'లిఙ్గార్చనరతః'** లింగార్చనపై ప్రీతి కలిగినవాడు **'శాన్తః'** శాంతచిత్తము కలిగిన వాడు, **'విజితమానసః'** మనస్సుని వశం చేసుకున్నవాడు **'శైవః'** శివభక్తుడు ఉండేవాడు.

पञ्चाग्निमध्यसंविष्टः पञ्चाक्षरपरायणः ।
पञ्चीकृतात्मा पञ्चात्मा बभूव विजितेन्द्रियः ॥ 37

పఞ్చాగ్నిమధ్యసంవిష్టః పఞ్చాక్షరపరాయణః |
పఞ్చీకృతాత్మా పఞ్చాత్మా బభూవ విజితేన్ద్రియః || 37 ||

పఞ్చాగ్నిమధ్యసంవిష్టః, పఞ్చాక్షరపరాయణః, పఞ్చీకృతాత్మా, పఞ్చాత్మా, బభూవ, విజితేన్ద్రియః

'పఞ్చాగ్నిమధ్యసంవిష్టః' పంచాగ్నులమధ్య ఉంటూ, **'పఞ్చాక్షరపరాయణః'** పంచాక్షర జపం చేస్తూ, **'పఞ్చీకృతాత్మా'** తన ఆత్మని పంచతత్త్వములో లీనం చేసి, **'పఞ్చాత్మా'** పంచతత్వములలో స్వస్వరూపాన్ని నిలిపి **'బభూవ విజితేన్ద్రియః'** జితేంద్రుడయ్యాడు.

तस्यैव निकटे कश्चिन्मयूरच्छत्रसंज्ञकः ।
वीरेशकुण्डपानीयं पीत्वा पीयूषसन्निभम् ॥ 38

తస్యైవ నికటే కశ్చిన్మయూరచ్ఛత్రసంజ్ఞకః |
వీరేశకుణ్డపానీయం పీత్వా పీయూషసన్నిభమ్ || 38 ||

తస్య, ఏవ, నికటే, కశ్చిత్, మయూరచ్ఛత్రసంజ్ఞకః, వీరేశకుణ్డపానీయం, పీత్వా, పీయూషసన్నిభమ్,
'తస్య ఏవ' అతని **'నికటే'** దగ్గర **'కశ్చిత్'** ఒకానొక **'మయూరచ్ఛత్రసంజ్ఞకః'** మయూరచ్ఛత్ర అనే పేరుగల నెమలి **'పీయూషసన్నిభమ్'** అమృతముతోసమానమైన **'వీరేశకుణ్డపానీయం'** వీరేశకుణ్డములో ఉన్న నీళ్ళని **'పీత్వా'** తాగి ....

दीर्घपिञ्छाग्रभागेन देवालयरजःकणान् ।
दूरीकुर्वन् वीक्षमाणो न्यवसत्प्रतिवासरम् ॥ 39

దీర్ఘపిఞ్ఛాగ్రభాగేన దేవాలయరజఃకణాన్ |
దూరీకుర్వన్ వీక్షమాణో న్యవసత్ప్రతివాసరమ్ || 39 ||

దీర్ఘపిఞ్ఛాగ్రభాగేన, దేవాలయరజఃకణాన్, దూరీకుర్వన్, వీక్షమాణః, న్యవసత్, ప్రతివాసరమ్
ఆ మయూరము **'దీర్ఘపిఞ్ఛాగ్రభాగేన'** పొడవైన పిఞ్ఛముతో **'ప్రతివాసరమ్'** ప్రతిరోజూ **'దేవాలయరజఃకణాన్'** దేవలయములో ఉన్న దుమ్ము కణములని **'దూరీకుర్వన్'** శుభ్రముచేస్తూ **'వీక్షమాణః'** వీరేశ్వరుని చూస్తూ **'న్యవసత్ '** నివసించెను.

ततः कदाचित्तत्रैव भिल्लिःकश्चित्समागतः ।
तं दृष्ट्वा स मयूरोऽपि भीतो दूरं गतो रुदन् । 40

తతః కదాచిత్తత్రైవ భిల్లిఃకశ్చిత్సమాగతః |
తం దృష్ట్వా స మయూరోఽపి భీతో దూరం గతో రుదన్ || 40 ||

తతః, కదాచిత్, తత్ర, ఏవ, భిల్లిః, కశ్చిత్, సమాగతః, తం, దృష్ట్వా, సః, మయూరః, అపి, భీతః, దూరం, గతః, రుదన్
'తతః' అప్పుడు **'కదాచిత్'** ఒకానొక సమయంలో **'తత్ర ఏవ'** అక్కడికే **'కశ్చిత్'** ఒకానొక **'భిల్లిః'** వ్యాధుడు/బోయవాడు **'సమాగతః'** వచ్చెను. **'సః'** ఆ **'మయూరః'** నెమలి **'తం'** ఆ బోయవాణ్ణి **'దృష్ట్వా'** చూసి **'భీతః'** భయముతో **'రుదన్ అపి'** మరియు ఏడుస్తూ **'దూరం'** దూరముగా **'గతః'** వెళ్ళెను.

किं कर्तव्यमयं दुष्टः प्राणग्राही समागतः ।
किं कर्तव्यं क्व गन्तव्यं हा काशी त्यज्यते मया ॥ 41

కిం కర్తవ్యమయం దుష్టః ప్రాణగ్రాహీ సమాగతః |

కిం కర్తవ్యం క్వ గన్తవ్యం హా కాశీ త్యజ్యతే మయా || 41 ||

కిం, కర్తవ్యం, అయం, దుష్టః, ప్రాణగ్రాహీ, సమాగతః, కిం, కర్తవ్యం, క్వ, గన్తవ్యం, హా, కాశీ, త్యజ్యతే, మయా

'దుష్టః' దుష్టుడు **'ప్రాణగ్రాహీ'** ప్రాణాంతకుడు/ప్రాణాలు తీసేవాడు **'సమాగతః'** వచ్చాడు, **'హా'** అయ్యో **'కాశీ'** కాశి **'మయా'** నా చేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది **'కిం'** ఏమి **'కర్తవ్యం'** చేయాలి ! **'క్వ'** ఎక్కడికి **'గన్తవ్యం'** వెళ్ళేది !

प्राणात्ययेऽपि काशीयं न त्याज्या सर्वथा जनैः ।
तादृशीयं मया काशी त्यज्यते किं करोम्यहम् ॥ 42

ప్రాణాత్యయేఽపి కాశీయం న త్యాజ్యా సర్వథా జనైః |

తాదృశీయం మయా కాశీ త్యజ్యతే కిం కరోమ్యహమ్ || 42 ||

ప్రాణాత్యయే, అపి, కాశీయం, న, త్యాజ్యా, సర్వథా, జనైః, తాదృశీ, ఇయం, మయా, కాశీ, త్యజ్యతే, కిం, కరోమి, అహమ్

'జనైః' మనుషుల చేత **'ప్రాణాత్యయే'** ప్రాణం పోయినా **'అపి'** కూడా **'ఇయం'** ఈ **'కాశీ'** కాశి **'సర్వథా'** ఎల్లప్పుడూ **'న త్యాజ్యా'** విడువ రాదు. **'తాదృశీ'** అలాంటి **'ఇయం'** ఈ **'కాశీ'** కాశి **'మయా'** నాచేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది **'అహమ్'** నేను **'కిం'** ఏమి **'కరోమి'** చేసేది.

अनेकजन्मतपसा लब्धा काशी शिवात्मिका ।
या सेयं दुरदृष्टेन त्यज्यते किं करोम्यहम् ॥ 43

అనేకజన్మతపసా లబ్ధా కాశీ శివాత్మికా |

యా సేయం దురదృష్టేన త్యజ్యతే కిం కరోమ్యహమ్ || 43 ||

అనేకజన్మతపసా, లబ్ధా, కాశీ, శివాత్మికా, యా, సా, ఇయం, దురదృష్టేన, త్యజ్యతే, కిం, కరోమి, అహమ్

'యా' ఏ కాశి **'అనేకజన్మతపసా'** అనేక జన్మముల తపస్సు ఫలితముగా **'లబ్ధా'** లభించినది, **'సా'** అలాంటి **'శివాత్మికా'** శివస్వరూపిణీ **'ఇయం'** ఈ కాశి **'దురదృష్టేన'** దురదృష్టముచేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది. **'అహమ్'** నేను **'కిం'** ఏమి **'కరోమి'** చేసేది.

काशी मुक्तिप्रदा रम्या सर्वपापप्रणाशिनी ।
त्यज्यते दुरदृष्टेन किं करोमि क्व याम्यहम् ॥ 44

కాశీ ముక్తిప్రదా రమ్యా సర్వపాపప్రణాశినీ |

త్యజ్యతే దురదృష్టేన కిం కరోమి క్వ యామ్యహమ్ || 44 ||

కాశీ, ముక్తిప్రదా, రమ్యా, సర్వపాపప్రణాశినీ, త్యజ్యతే, దురదృష్టేన, కిం, కరోమి, క్వ, యామి, అహమ్

'ముక్తిప్రదా' ముక్తిని ప్రసాదించే **'రమ్యా'** రమ్యమైన **'సర్వపాపప్రణాశినీ'** సర్వ పాపములని నశింపచేసే ఈ **'కాశీ'** కాశీ **'దురదృష్టేన'** దురదృష్టముచేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది. **'అహమ్'** నేను **'కిం'** ఏమి **'కరోమి'** చేసేది **'క్వ'** ఎక్కడికి **'యామి'** వెళ్ళను ?

काशी पुण्यैकनिलया सर्वार्तिभयनाशिनी ।
पापौघपरिपाकेन त्यज्यते किं करोम्यहम् ।। 45

కాశీ పుణ్యైకనిలయా సర్వార్తిభయనాశినీ |
పాపౌఘపరిపాకేన త్యజ్యతే కిం కరోమ్యహమ్ || 45 ||

కాశీ, పుణ్యైకనిలయా, సర్వార్తిభయనాశినీ, పాపౌఘపరిపాకేన, త్యజ్యతే, కిం, కరోమ్యహమ్

'పుణ్యైకనిలయా' పుణ్యములకి ఆశ్రయమైన **'సర్వార్తిభయనాశినీ'** అన్ని పీడలని భయములని నశింపచేసే **'కాశీ'** కాశీ **'పాపౌఘపరిపాకేన'** మిక్కిలి పాపముల కారణము చేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది **'అహమ్'** నేను **'కిం'** ఏమి **'కరోమి'** చేసేది.

अहो यद्यपि काशीयं न त्याज्या मुक्तिकाङ्क्षिभिः ।
त्यज्यते सेयमेवाद्य महापातकिना मया ।। 46

అహో యద్యపి కాశీయం న త్యాజ్యా ముక్తికాఙ్క్షిభిః |
త్యజ్యతే సేయమేవాద్య మహాపాతకినా మయా || 46 ||

అహో, యది, అపి, కాశీ, ఇయం, న, త్యాజ్యా, ముక్తికాఙ్క్షిభిః, త్యజ్యతే, సా, ఇయం, ఏవ, అద్య, మహాపాతకినా, మయా

'అహో' అయ్యో! **'యది అపి'** ఏమైనప్పటికీ **'ఇయం'** ఈ **'కాశీ'** కాశీ **'ముక్తికాఙ్క్షిభిః'** ముక్తిని కాంక్షించేవారిచేత **'న త్యాజ్యా'** విడువరాదు. అయినప్పటికీ **'సా ఇయం ఏవ'** ఈ కాశియే **'అద్య'** ఇవ్వాళ **'మహాపాతకినా మయా'** పాపాత్ముడైన నా చేత **'త్యజ్యతే'** విడువబడుతున్నది.

कानि पापानि दुष्टानि कृतानि बहुधा मया ।
विश्वेशनगरी काशी त्यज्यते किं करोम्यहम् ।। 47

కాని పాపాని దుష్టాని కృతాని బహుధా మయా |
విశ్వేశనగరీ కాశీ త్యజ్యతే కిం కరోమ్యహమ్ || 47 ||

కాని, పాపాని, దుష్టాని, కృతాని, బహుధా, మయా, విశ్వేశనగరీ, కాశీ, త్యజ్యతే, కిం, కరోమి, అహమ్

'మయా' నాచేత **'బహుధా'** బహువిధములుగా **'కాని'** ఏవో **'దుష్టాని'** దుష్టమైన **'పాపాని'** పాపములు **'కృతాని'** చేయబడినవి. అందుమూలాన **'విశ్వేశనగరీ'** విశ్వేశనగరి అయిన **'కాశీ'** కాశి **'త్యజ్యతే'** విడువబడుతున్నది, **'అహమ్'** నేను **'కిం'** ఏమి **'కరోమి'** చేసేది.

अपराधः कृतः को वा मया काशी वियोगजः (कृत्) ।
आनन्दवनदेशेन वियोगो जायते मम ।। 48

అపరాధః కృతః కో వా మయా కాశీ వియోగజః |

ఆనన్దవనదేశేన వియోగో జాయతే మమ || 48 ||

అపరాధః, కృతః, కః, వా, మయా, కాశే, వియోగజః, ఆనన్దవనదేశేన, వియోగః, జాయతే, మమ

'మయా' నా చేత **'కాశే వియోగజః'** కాశీ వియోగము కలుగటు తగిన **'కః'** ఏ **'అపరాధః'** అపరాధము **'కృతః'** చేయబడినది! దేనివలన **'మమ'** నాకు **'ఆనన్దవనదేశేన'** ఆనన్దవనమునుండి **'వియోగః'** వియోగము **'జాయతే'** పుట్టినది/జరుగుతున్నది.

श्रीकालभैरवस्याद्य कोपो जातो भविष्यति ।
कदाचिन्न कृतं प्रायो दण्डपाण्यर्चनं मया ॥ 49

శ్రీకాలభైరవస్యాద్య కోపో జాతో భవిష్యతి |
కదాచిన్న కృతం ప్రాయో దణ్డపాణ్యర్చనం మయా || 49 ||

శ్రీకాలభైరవస్య, అద్య, కోపః, జాతః, భవిష్యతి, కదాచిత్, న, కృతం, ప్రాయః, దణ్డపాణ్యర్చనం, మయా

'అద్య' ఇవ్వాళ **'శ్రీకాలభైరవస్య'** శ్రీకాలభైరవనియొక్క **'కోపః'** కోపము **'జాతః'** పుట్టడం **'భవిష్యతి'** జరుగుతుంది. **'ప్రాయః'** ఇంచుమించు **'మయా'** నా చేత **'కదాచిత్'** ఎప్పుడో **'దణ్డపాణ్యర్చనం'** దణ్డపాణి అర్చనము **'న కృతం'** చేయబడలేదు.

नो चेत्काशीवियोगोऽद्य कथं वा जायते मम ।
नोचेत्कथं वियोगः स्यात् वीरेशेन मयाधुना ॥ 50

నో చేత్కాశీవియోగోఽద్య కథం వా జాయతే మమ |
నోచేత్కథం వియోగః స్యాత్ వీరేశేన మయాధునా || 50 ||

నో, చేత్, కాశీవియోగః, అద్య, కథం, వా, జాయతే, మమ, నో, చేత్, కథం, వియోగః, స్యాత్, వీరేశేన, మయా, అధునా

'నో చేత్' లేనిచో **'అద్య'** ఇవ్వాళ **'మమ'** నా యొక్క **'కాశీవియోగః'** కాశీవియోగం **'కథం'** ఎలా **'వా జాయతే'** పుడుతున్నది ? **'నో చేత్'** లేనిచో **'అధునా'** ఇప్పుడు **'వీరేశేన'** వీరేశ్వరుని వద్దనుండి **'వియోగః'** విడుచుట/వియోగం **'కథం'** ఎలా **'స్యాత్'** జరుగుతున్నది.

हा काशीश महादेव कृपां कुरु कृपानिधे ।
रुद्रावासवियोगोऽद्य मया सोढुं न शक्यते ॥ 51

హా కాశీశ మహాదేవ కృపాం కురు కృపానిధే |
రుద్రావాసవియోగోఽద్య మయా సోఢుం న శక్యతే || 51 ||

హా, కాశీశ, మహాదేవ, కృపాం, కురు, కృపానిధే, రుద్రావాసవియోగః, అద్య, మయా, సోఢుం, న, శక్యతే

'హా' అయ్యో! **'కాశీశ'** కాశీనగరానికి ఈశ్వరా! **'మహాదేవ'** మహాదేవా! **'కృపానిధే'** దయాసముద్రుడా! **'కృపాం'** కృపని **'కురు'** చేయి/చూపించు, **'రుద్రావాసవియోగః'** రుద్రుని యొక్క వాసమైన ఈ చోటుతో వియోగం **'అద్య'** ఇవ్వాళ **'మయా'** నాచేత **'సోఢుం'** సహించడం **'న శక్యతే'** సహించలేనిది.

भक्तवत्सल विश्वेश विश्ववन्द्यजगत्प्रभो ।
काशीवियोगजं दुःखं निवारय निवारय ॥ 52

భక్తవత్సల విశ్వేశ విశ్వవన్ద్యజగత్ప్రభో |

కాశీవియోగజం దుఃఖం నివారయ నివారయ || 52 ||

భక్తవత్సల, విశ్వేశ, విశ్వవన్ద్య,జగత్ప్రభో,కాశీవియోగజం, దుఃఖం, నివారయ, నివారయ

'భక్తవత్సల' ఓ! భక్తవత్సల! **'విశ్వేశ'** ఓ! విశ్వేశ! **'విశ్వవన్ద్య'** అందరిచేత నమస్కరింపడేవాడా! **'జగత్ప్రభో'** ఓ! జగత్ప్రభో! **'కాశీవియోగజం'** కాశీనివిడువలసినందుకు వస్తున్న **'దుఃఖం'** దుఃఖాన్ని **'నివారయ నివారయ'** తప్పకుండా నివారించు!

हा वीरेश कृपासिन्धो हा भक्तजनवत्सल ।
ममापराधाः क्षन्तव्याः देहि काश्यां सदा स्थितिम् ॥ 53

హా వీరేశ కృపాసిన్ధో హా భక్తజనవత్సల |

మమాపరాధాః క్షన్తవ్యాః దేహి కాశ్యాం సదా స్థితిమ్ || 53 ||

హా, వీరేశ, కృపాసిన్ధో, హా, భక్తజనవత్సల, మమ, అపరాధాః, క్షన్తవ్యాః, దేహి, కాశ్యాం, సదా, స్థితిమ్

'హా వీరేశ' హా వీరేశ! **'కృపాసిన్ధో'** దయాసముద్రుడా! **'హా, భక్తజనవత్సల'** హా భక్తజనులపట్ల వత్సల్యము కలిగిన వాడా! **'మమ'** నా యొక్క **'అపరాధాః'** అపరాధములు **'క్షన్తవ్యాః'** క్షమించదగినవి. **'కాశ్యాం'** కాశీలో **'సదా'** ఎల్లప్పుడూ **'స్థితిమ్'** నివాసం **'దేహి'** ఇవ్వు/ అనుగ్రహించు!

अपराधिषु भक्तेषु क्षमा युक्तां महात्मनाम् ।
इदं विचार्य वीरेश काशीवासं प्रयच्छ मे ॥ 54

అపరాధిషు భక్తేషు క్షమా యుక్తాం మహాత్మనామ్ |

ఇదం విచార్య వీరేశ కాశీవాసం ప్రయచ్ఛ మే || 54 ||

అపరాధిషు, భక్తేషు, క్షమా, యుక్తాం, మహాత్మనామ్, ఇదం, విచార్య, వీరేశ, కాశీవాసం, ప్రయచ్ఛ, మే

'వీరేశ' హే! వీరేశ! **'అపరాధిషు'** అపరాధం చేసిన **'భక్తేషు'** భక్తులను **'మహాత్మనామ్'** మహాత్ములు **'క్షమా'** క్షమించడం **'యుక్తాం'** తగినది, **'ఇదం'** ఇలా **'విచార్య'** ఆలోచించి **'మే'** నాకు **'కాశీవాసం'** కాశీవాసాన్ని **'ప్రయచ్ఛ'** ప్రసాదించు.

मनोवाक्कायजन्मानि पातकानि क्षमस्व मे ।
प्रयच्छ वासं गौरीश नित्यमानन्दकानने ॥ 55

మనోవాక్కాయజన్మాని పాతకాని క్షమస్వ మే |

ప్రయచ్ఛ వాసం గౌరీశ నిత్యమానన్దకాననే || 55 ||

మనోవాక్కాయజన్మాని, పాతకాని, క్షమస్వ, మే, ప్రయచ్ఛ, వాసం, గౌరీశ, నిత్యం, అనన్దకాననే

'గౌరీశ' ఓ! గౌరీశా! **'మనోవాక్కాయజన్మాని'** మనస్సుతో వాక్కుతో శరీరముతో చేసిన **'పాతకాని'** పాపములను **'క్షమస్వ'** క్షమించు. **'అనన్దకాననే'** ఆనందవనములో **'నిత్యం'** ఎల్లప్పుడూ **'వాసం'** నివాసం **'ప్రయచ్ఛ'** ప్రసాదించు.

शिवेति नामदावाग्निः करोत्यघवनक्षयम् ।
क्व पातकं ममास्तीश काशीवासं प्रयच्छ मे ॥ 56

శివేతి నామదావాగ్నిః కరోత్యఘవనక్షయమ్ |
క్వ పాతకం మమాస్తీశ కాశీవాసం ప్రయచ్ఛమే || 56 ||

శివ, ఇతి, నామదావాగ్నిః, కరోతి, అఘవనక్షయమ్, క్వ, పాతకం, మమ, అస్తి, ఈశ, కాశీవాసం, ప్రయచ్ఛ, మే

'ఈశ' ఓ! ఈశా! **'శివ'** శివ **'ఇతి'** అను **'నామదావాగ్నిః'** పేరుకలిగిన వన అగ్ని **'అఘవనక్షయమ్'** వనములాగా వ్యాపించిన పాపములను క్షయించడం **'కరోతి'** చేస్తుంది. మరి **'మమ'** నా యొక్క **'పాతకం'** పాపము **'క్వ'** ఎక్కడ **'అస్తి'** ఉన్నది! అందుకు **'మే'** నాకు **'కాశీవాసం'** కాశీవాసాన్ని **'ప్రయచ్ఛ'** ప్రసాదించు!

अन्नपूर्णे कृपापूर्णे तूर्णं पूर्णेन्दुसुप्रभे ।
काशीनिवासभिक्षान्नं (क्षां मे)देहि देहि शिवप्रिये ॥ 57

అన్నపూర్ణే కృపాపూర్ణే తూర్ణం పూర్ణేన్దుసుప్రభే |
కాశీనివాసభిక్షాన్నం దేహి దేహి శివప్రియే || 57 ||

అన్నపూర్ణే, కృపాపూర్ణే, తూర్ణం, పూర్ణేన్దుసుప్రభే, కాశీనివాసభిక్షాన్నం, దేహి, దేహి, శివప్రియే

'అన్నపూర్ణే' ఓ! అన్నాన్ని ప్రసాదించే దేవీ! **'కృపాపూర్ణే'** ఓ! కృపతో నిండిన దేవీ! **'పూర్ణేన్దుసుప్రభే'** ఓ! పూర్ణ చంద్రునిలా శోభయామానంగా ఉన్న దేవీ! **'శివప్రియే'** శివుని ప్రేయసి! **'తూర్ణం'** వెంటనే **'కాశీనివాసభిక్షాన్నం'** కాశీనివాసం అనే భిక్షని **'దేహి దేహి'** ఇవ్వు! ఇవ్వు!

इति प्रलपमानं तं मयूरं शुष्कतालुकम् ।
विलोक्य करुणासिन्धुः वीरे(धुर्वी)शो भक्तवत्सलः ॥ 58

ఇతి ప్రలపమానం తం మయూరం శుష్కతాలుకమ్ |
విలోక్య కరుణాసిన్ధుః వీరేశో భక్తవత్సలః || 58 ||

ఇతి, ప్రలపమానం, తం, మయూరం, శుష్కతాలుకమ్, విలోక్య, కరుణాసిన్ధుః, వీరేశః, భక్తవత్సలః

'భక్తవత్సలః' భక్తులపట్ల వాత్సల్యం కలిగిన దేవా! **'కరుణాసిన్ధుః'** కరుణాసముద్రుడా! **'వీరేశః'** వీరేశా! **'ఇతి'** అని **'ప్రలపమానం'** విలాపముతో మాటాడుతున్న **'శుష్కతాలుకమ్'** నాలిక ఎండిపోయిన **'తం'** ఆ **'మయూరం'** నెమలిని **'విలోక్య'** చూసి ...

शैववर्येषु पश्यत्सु शूलपाणिरुदङ्मुखः ।
श्राव्यमार्तिहरं वाक्य मुवाचाहूय तं द्विजम् ॥ 59

శైవవర్యేషు పశ్యత్సు శూలపాణిరుదఙ్ముఖః |

శ్రావ్యమార్తిహరం వాక్యమువాచాహూయ తం ద్విజమ్ || 59 ||

శైవవర్యేషు, పశ్యత్సు, శూలపాణిః, ఉదఙ్ముఖః, శ్రావ్యం, ఆర్తిహరం, వాక్యం, ఉవాచ, ఆహూయ, తం, ద్విజమ్

'శైవవర్యేషు' శివభక్తులలో అత్యుత్తమంగా ఉన్న **'తం'** ఆ **'ద్విజమ్'** పక్షిని **'పశ్యత్సు'** చూస్తుండగానే **'ఉదఙ్ముఖః'** ఉత్తరముఖంగా కూర్చున్న **'శూలపాణిః'** శూలపాణి (శివుడు) **'ఆహూయ'** చేరదీసి **'శ్రావ్యం'** శ్రవణయోగ్యమైన **'ఆర్తిహరం'** ఆర్తినిహరించే **'వాక్యం'** మాటని **'ఉవాచ'** పలికెను.

श्रीविश्वेश्वर (वीरेश्वर) उवाच -

रे रे मयूर मा रोदीर्मा रोदीर्भीतिमुत्सृज ।
अभयं तव दास्यामि दुःखं मा कुरु सर्वदा ॥ 60

శ్రీవిశ్వేశ్వర (వీరేశ్వర) ఉవాచ -

రే రే మయూర మా రోదీర్మా రోదీర్భీతిముత్సృజ |
అభయం తవ దాస్యామి దుఃఖం మా కురు సర్వదా || 60 ||

శ్రీవిశ్వేశ్వర (వీరేశ్వర) ఉవాచ, రే, రే, మయూర, మా, రోదీః, మా, రోదీః, భీతిం, ఉత్సృజ, అభయం, తవ, దాస్యామి, దుఃఖం, మా, కురు, సర్వదా

“ **'రే రే'** ఓఓ! **'మయూర'** నెమలి! **'మా రోదీః మా రోదీః'** ఏడవకు! ఏడవకు! **'భీతిం'** భయాన్ని **'ఉత్సృజ'** త్యజించు **'తవ'** నీకు **'అభయం'** అభయాన్ని **'దాస్యామి'** ఇస్తాను **'సర్వదా'** ఎప్పుడూ **'దుఃఖం'** దుఃఖ **'మా కురు'** పడకు/చెందకు” అని శ్రీవిశ్వేశ్వరుడు/వీరేశ్వరుడు పలికెను.

स्वजातिधर्ममाश्रित्य चापमारोपितं करे ।
धृत्वा तिष्ठति भिल्लोऽयं हिंसां नैव करिष्यति ॥ 61

స్వజాతిధర్మమాశ్రిత్య చాపమారోపితం కరే |
ధృత్వా తిష్ఠతి భిల్లోఽయం హింసాం నైవ కరిష్యతి || 61 ||

స్వజాతిధర్మం, ఆశ్రిత్య, చాపం, ఆరోపితం, కరే, ధృత్వా, తిష్ఠతి, భిల్లః, అయం, హింసాం, న, ఏవ, కరిష్యతి

'అయం' ఈ **'భిల్లః'** వేటగాడు **'స్వజాతిధర్మం'** తన జాతికి తగిన ధర్మాన్ని **'ఆశ్రిత్య'** అవలంబించి **'కరే'** చేతిలో/భుజము మీద **'ఆరోపితం'** ధరించి **'చాపం'** ధనుస్సుని **'ధృత్వా'** తీసుకుని **'తిష్ఠతి'** ఉన్నాడు. **'హింసాం'** హింసని **'న, ఏవ'** ఎప్పటికీ **'కరిష్యతి'** చేయడు.

काश्यां धर्मार्थमायान्ति पुरुषाः पुण्यतत्पराः ।
नाधर्मार्थं च हिंसार्थं शोकदानार्थमेव च ॥ 62

కాశ్యాం ధర్మార్థమాయాన్తి పురుషాః పుణ్యతత్పరాః |
నాధర్మార్థం చ హింసార్థం శోకదానార్థమేవ చ || 62 ||

కాశ్యాం, ధర్మార్థం, ఆయాన్తి, పురుషాః, పుణ్యతత్పరాః, న, అధర్మార్థం, చ, హింసార్థం, శోకదానార్థం, ఏవ, చ

'పుణ్యతత్పరాః' పుణ్యకర్మలలో ఆసక్తి కలిగిన **'పురుషాః'** మనుషులు **'కాశ్యాం'** కాశిలో **'ధర్మార్థం'** ధర్మాన్ని ఆచరించడానికి **'ఆయాన్తి'** వస్తారు, అంతేకాని **'అధర్మార్థం'** అధర్మంకోసం **'హింసార్థం'** హింసకోసం **'చ'** మరియు **'శోకదానార్థం'** శోకాన్ని కలిగించడానికి **'న ఏవ'** మాత్రము కాదు.

अतो दुःखं न कर्तव्यं मयूराधिप मा शुचः ।
सुखेन संवसात्रैव काश्यां धर्मेण सर्वदा ॥ 63

అతో దుఃఖం న కర్తవ్యం మయూరాధిప మా శుచః |
సుఖేన సంవసాత్రైవ కాశ్యాం ధర్మేణ సర్వదా || 63 ||

అతః, దుఃఖం, న, కర్తవ్యం, మయూరాధిప, మా, శుచః, సుఖేన, సంవస, అత్ర, ఏవ, కాశ్యాం, ధర్మేణ, సర్వదా

'మయూరాధిప' ఓ! నెమలి రాజా! **'అతః'** అందుకు **'దుఃఖం'** దుఃఖం **'న కర్తవ్యం'** చేయవద్దు/పడవద్దు. **'మా శుచః'** శోకపడవద్దు. **'సుఖేన'** సుఖముగా **'ధర్మేణ'** ధర్మమార్గములో **'సర్వదా'** ఎల్లవేళలా **'అత్ర'** ఇక్కడ **'కాశ్యాం ఏవ'** కాశిలోనే **'సంవస'** నివసించు.

काश्यां दुःखप्रदो मर्त्यो यस्य कस्यापि देहिनः ।
यात्येव नरकं घोरं यावदाचन्द्रतारकम् ॥ 64

కాశ్యాం దుఃఖప్రదో మర్త్యో యస్య కస్యాపి దేహినః |
యాత్యేవ నరకం ఘోరం యావదాచన్ద్రతారకమ్ || 64 ||

కాశ్యాం, దుఃఖప్రదః, మర్త్యః, యస్య, కస్య, అపి, దేహినః, యాతి, ఏవ, నరకం, ఘోరం, యావత్, అచన్ద్రతారకమ్

'కాశ్యాం' కాశిలో **'యస్య కస్య'** ఏ ఒక్క **'దేహినః అపి'** ప్రాణికైనా **'దుఃఖప్రదః'** దుఃఖాన్ని ఇచ్చే **'మర్త్యః'** మనిషి, **'అచన్ద్రతారకమ్'** చంద్రతారకలు **'యావత్ '** ఉన్నంత కాలం **'ఘోరం'** ఘోర **'నరకం'** నరకానికి **'యాతి'** వెళతాడు (నరకంలో ఉంటాడు).

चराचराणि लिङ्गानि काश्यां तिष्ठन्त्यनेकधा ।
तेषु सर्वेषु पूजैव कर्तव्या विधिवज्जनैः ॥ 65

చరాచరాణి లిఙ్గాని కాశ్యాం తిష్ఠన్త్యనేకధా |
తేషు సర్వేషు పూజైవ కర్తవ్యా విధివజ్జనైః || 65 ||

చరాచరాణి, లిఙ్గాని, కాశ్యాం, తిష్ఠంతి, అనేకధా, తేషు, సర్వేషు, పూజా, ఏవ, కర్తవ్యా, విధివత్, జనైః

'కాశ్యాం' కాశిలో **'చరాచరాణి'** కదిలేవి-కదలనివి **'లిఙ్గాని'** లింగములు **'అనేకధా'** చాలా ప్రకారములుగా **'తిష్ఠంతి'** ఉంటాయి. **'తేషు'** వాటి **'సర్వేషు'** అన్నిటియందు **'జనైః'** మనుష్యులచేత **'విధివత్'** విధిపూర్వకముగా **'పూజా ఏవ'** పూజయే **'కర్తవ్యా'** చేయబడాలి.

तत्तथैव शरीराणि रम्याणि विमलानि च ।
चरलिङ्गानि दिव्यानि विज्ञेयानि महात्मना ॥ 66

తత్తథైవ శరీరాణి రమ్యాణి విమలాని చ |

చరలిఙ్గాని దివ్యాని విజ్ఞేయాని మహాత్మనా || 66 ||

తత్, తథా ఏవ, శరీరాణి, రమ్యాణి, విమలాని, చ, చరలిఙ్గాని, దివ్యాని, విజ్ఞేయాని, మహాత్మనా

'తథా ఏవ' అలాగే **'తత్'** ఆ (శివభక్తుల) **'శరీరాణి'** శరీరములు/దేహములు **'రమ్యాణి'** రమ్యమైన/మనోహరమైన **'విమలాని'** స్వచ్ఛమైన **'దివ్యాని'** దివ్యమైన **'చరలిఙ్గాని'** కదిలే లింగాలు అని **'మహాత్మనా'** మహాత్ములచేత **'విజ్ఞేయాని'** తెలుసుకోవలసినది.

किन्नरो मनुजो यक्षो गन्धर्वो वामरोऽपि वा ।
तत्तथैव शरीरेषु दुःखदो याति यातनाम् ॥ 67

కిన్నరో మనుజో యక్షో గన్ధర్వో వామఽరోపి వా |

తత్తథైవ శరీరేషు దుఃఖదో యాతి యాతనామ్ || 67 ||

కిన్నరః, మనుజః, యక్షః, గంధర్వః, వా, అమరః, అపి, వా, తత్, తథా, ఏవ, శరీరేషు, దుఃఖదః, యాతి, యాతనామ్

'తత్' వాటికి(చరలింగాలకి/శివభక్తులకి) **'దుఃఖదః'** దుఃఖాన్ని కలిగించే **'కిన్నరః'** కిన్నరుడు **'మనుజః'** మానవుడు **'యక్షః'** యక్షుడు **'గంధర్వః'** గంధర్వుడు **'వా'** కానీ/లేదా **'అమరః'** అమరుడు **'అపి వా'** ఎవరైనా కాని **'తథా, ఏవ'** ఆలాగే/తగినవిధముగా **'యాతనామ్'** యాతనలు **'యాతి'** పొందుతారు.

शैवदुःखप्रदो मर्त्यो विष्ठायां जायते क्रमिः ।
तेनोत्कृष्टं पुनर्जन्म नारं नावाप्यते ध्रुवम् ॥ 68

శైవదుఃఖప్రదో మర్త్యో విష్ఠాయాం జాయతే కృమిః |

తేనోత్కృష్టం పునర్జన్మ నారం నావాప్యతే ధృవమ్ || 68 ||

శైవదుఃఖప్రదః, మర్త్యః, విష్ఠాయాం, జాయతే, కృమిః, తేన, ఉత్కృష్టం, పునర్జన్మ, నారం, న, అవాప్యతే, ధృవమ్

'శైవదుఃఖప్రదః' శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'మర్త్యః'** మానవుడు **'విష్ఠాయాం'** మలంలో **'కృమిః'** క్రిమిలాగా **'జాయతే'** పుడతాడు. **'తేన'** ఆ పాపముచేత **'ఉత్కృష్టం'** ఉత్తమమైన **'నారం'** మానవ **'పునర్జన్మ'** జన్మ **'ధృవమ్'** ఖచ్చితంగా **'న అవాప్యతే'** పొందబడదు.

अरण्ये निर्जने देशे जलघासविवर्जिते ।
सूकरो जायते नूनं शैवदुःखकरः सुरः ॥ 69

అరణ్యే నిర్జనే దేశే జలఘాసవివర్జితే |

సూకరో జాయతే నూనం శైవదుఃఖకరః సురః || 69 ||

అరణ్యే, నిర్జనే, దేశే, జలఘాసవివర్జితే, సూకరః, జాయతే, నూనం, శైవదుఃఖకరః, సురః

'శైవదుఃఖకరః' శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'సురః'** సురుడు **'నిర్జనే'** జనరహితమైన, **'అరణ్యే'** అరణ్యములో, **'జలఘాసవివర్జితే'** నీరు గడ్డి లేని **'దేశే'** దేశంలో, **'నూనం'** నిశ్చయముగా **'సూకరః'** పందిలాగా **'జాయతే'** పుడతాడు.

अमेध्यभक्षणासक्तो नानाव्रणविदूषितः ।
रासभो जायते नूनं किन्नरः शैवदुःखदः ॥ 70

అమేధ్యభక్షణాసక్తో నానావ్రణవిదూషితః |

రాసభో జాయతే నూనం కిన్నరః శైవదుఃఖదః || 70 ||

అమేధ్యభక్షణాసక్తః, నానావ్రణవిదూషితః, రాసభః, జాయతే, నూనం, కిన్నరః, శైవదుఃఖదః

'శైవదుఃఖదః' శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'కిన్నరః'** కిన్నరుడు **'నూనం'** ఖచ్చితంగా **'అమేధ్యభక్షణాసక్తః'** అశుద్ధవవస్తువులని తినే **'నానావ్రణవిదూషితః'** నానా పుండ్లతో ఉన్న **'రాసభః'** గాడిద శరీరముతో **'జాయతే'** పుడతాడు.

शैवदुःखकरो यक्षो शृगालो जायते वने ।
गन्धर्वो जायते गृध्रः शैवदुःखकरो ध्रुवम् ॥ 71

శైవదుఃఖకరో యక్షో శృగాలో జాయతే వనే |

గన్ధర్వో జాయతే గృధ్రః శైవదుఃఖకరో ధృవమ్ || 71 ||

శైవదుఃఖకరః, యక్షః, శృగాలః, జాయతే, వనే, గన్ధర్వః, జాయతే, గృధ్రః, శైవదుఃఖకరః, ధృవమ్

'శైవదుఃఖకరః' శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'యక్షః'** యక్షుడు **'వనే'** వనములో **'శృగాలః'** నక్కలాగా **'జాయతే'** పుడతాడు. అలాగే శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'గన్ధర్వః'** గంధర్వుడు **'ధృవమ్'** నిశ్చయముగా **'గృధ్రః'** రాబందులాగా **'జాయతే'** పుడతాడు.

शैवदुःखकरो दुष्टः काश्यां दैवान्मृतो नरः ।
अघोरयातनां प्राप्य तिष्ठत्याचन्द्रतारकम् ॥ 72

శైవదుఃఖకరో దుష్టః కాశ్యాం దైవాన్మృతో నరః |

అఘోరయాతనాం ప్రాప్య తిష్ఠత్యాచన్ద్రతారకమ్ || 72 ||

శైవదుఃఖకరః, దుష్టః, కాశ్యాం, దైవాత్, మృతః, నరః, అఘోరయాతనాం, ప్రాప్య, తిష్ఠతి, ఆచన్ద్రతారకమ్

'శైవదుఃఖకరః' శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే **'దుష్టః నరః'** దుర్మార్గుడైన మానవుడు **'కాశ్యాం'** కాశిలో **'దైవాత్'** దైవనిర్ణయం వలన **'మృతః'** మరణిస్తే **'ఆచన్ద్రతారకమ్'** చంద్రతారకలు ఉన్నంతకాలం **'అఘోరయాతనాం'** అత్యంతమైన భయంకరమైన దుఃఖాన్ని **'ప్రాప్య'** చెంది **'తిష్ఠతి'** ఉండిపోతాడు.

शैवं शरीरममलं शिवालयमुदाहृतम् ।
तस्य दुःखप्रदानेन दुःखितोऽहं न संशयः ॥ 73

శైవం శరీరమమలం శివాలయముదాహృతమ్ |

తస్య దుఃఖప్రదానేన దుఃఖితోహం న సంశయః || 73 ||

శైవం, శరీరం, అమలం, శివాలయం, ఉదాహృతం, తస్య, దుఃఖప్రదానేన, దుఃఖితః, అహం, న, సంశయః

'శైవం' శివభక్తుల **'అమలం'** నిర్మలమైన **'శరీరం'** శరీరం **'శివాలయం'** శివాలయమని **'ఉదాహృతం'** చెప్పబడుతున్నది. **'తస్య'** వారిని **'దుఃఖప్రదానేన'** దుఃఖం ఇవ్వడం వలన **'అహం'** నేను **'దుఃఖితః'** దుఃఖపడాతాను **'న సంశయః'** అనేదానిలో సందేహం లేదు.

सर्वदेवोत्तमे नित्ये मयि दुःखप्रदो जनः ।
अघोरनरकं नित्यं दुःखितो निवसिष्यति ॥ 74

సర్వదేవోత్తమే నిత్యే మయి దుఃఖప్రదో జనః |
అఘోరనరకం నిత్యం దుఃఖితో నివసిష్యతి || 74 ||

సర్వదేవోత్తమే, నిత్యే, మయి, దుఃఖప్రదః, జనః, అఘోరనరకం, నిత్యం, దుఃఖితః, నివసిష్యతి

'జనః' ఏ జనులు **'సర్వదేవోత్తమే'** సర్వ దేవతలలో శ్రేష్ఠుడైన **'నిత్యే'** నిత్యుడనైన **'మయి'** నన్ను **'దుఃఖప్రదః'** దుఃఖపరుస్తే, అలాంటి వాళ్ళు **'అఘోరనరకం'** ఘోరమైన నరకంలో **'నిత్యం'** సర్వదా **'దుఃఖితః'** దుఃఖితుడై **'నివసిష్యతి'** ఉంటాడు.

स एव धन्यः पुण्यात्मा स एव जगतां गुरुः ।
स एव देवपूज्यश्च यस्मिंस्तुष्टो भवाम्यहम् ॥ 75

స ఏవ ధన్యః పుణ్యాత్మా స ఏవ జగతాం గురుః |
స ఏవ దేవపూజ్యశ్చ యస్మింస్తుష్టో భవామ్యహమ్ || 75 ||

సః, ఏవ, ధన్యః, పుణ్యాత్మా, సః, ఏవ, జగతాం, గురుః, సః, ఏవ, దేవపూజ్యః, చ, యస్మిన్, తుష్టో, భవామి, అహమ్

'యస్మిన్' ఎవరియందు **'అహమ్'** నేను **'తుష్టః భవామి'** సంతుష్టుడనైతానో **'సః ఏవ'** వాడే **'ధన్యః'** ధన్యుడు, **'సః ఏవ'** వాడే **'పుణ్యాత్మా'** ప్రవిత్రహృదయం కలిగినవాడు, **'సః ఏవ'** వాడే **'జగతాం'** లోకానికి **'గురుః'** గురువు, **'చ'** మరియు **'సః ఏవ'** వాడే **'దేవపూజ్యః'** దేవతల చేత పూజించబడతాడు.

स एव यतनाभोक्ता स एव नरकालयः ।
स एव दुर्भगो भाव्यो यस्मिन्रुष्टो भवाम्यहम् ॥ 76

స ఏవ యాతనాభోక్తా స ఏవ నరకాలయః |
స ఏవ దుర్భగో భావ్యో యస్మిన్ రుష్టో భవామ్యహమ్ || 76 ||

సః, ఏవ, యాతనాభోక్తా, సః, ఏవ, నరకాలయః, సః, ఏవ, దుర్భగః, భావ్యః, యస్మిన్, రుష్టః, భవామి, అహమ్

'యస్మిన్' ఎవరియందు **'అహమ్'** నేను **'రుష్టః'** కోపంగా **'భవామి'** ఉంటానో **'సః'** అతడు **'ఏవ'** మాత్రం **'యాతనాభోక్తా'** యాతనలను అనుభవిస్తాడు, **'సః'** అతడు **'ఏవ'** మాత్రం **'నరకాలయః'** నరకానికి స్థానం అవుతాడు, **'సః'** అతడు **'ఏవ'** మాత్రం **'దుర్భగః'** భాగ్యహీనుడు **'భావ్యః'** అని తెలుసుకోవాలి.

मामन्यदेवसदृशं मनुते यदि मानवः ।
सोऽपि घोरतरे तीक्ष्णे नरके निवसिष्यति ॥ 77

मामन्यदेवसदृशं मनुते यदि मानवः ।
सोऽपि घोरतरे तीक्ष्णे नरके निवसिष्यति ॥ ७७ ॥

మామన్యదేవసదృశం మనుతే యది మానవః |
సోఽపి ఘోరతరే తీక్ష్ణే నరకే నివసిష్యతి || 77 ||

మామ్, అన్యదేవసదృశం, మనుతే, యది, మానవః, సః, అపి, ఘోరతరే, తీక్ష్ణే, నరకే, నివసిష్యతి

'యది' ఒకవేళ ఏ **'మానవః'** మానవుడు **'మాం'** నన్ను **'అన్యదేవసదృశం'** వేరే దేవుడితో సమానముగా **'మనుతే'** భావిస్తే, **'సః అపి'** వాడు కూడా **'ఘోరతరే'** భయంకరమైన **'తీక్ష్ణే'** దారుణమైన **'నరకే'** నరకములో **'నివసిష్యతి'** వాసం చేస్తాడు/ఉంటాడు.

देवोत्तमोऽहमजरो निष्कलङ्को निरञ्जनः ।
न मत्तोऽभ्यधिको देवो न मया सदृशोऽपि वा ॥ 78

దేవోత్తమోఽహమజరో నిష్కలఙ్కో నిరఞ్జనః |
న మత్తోఽభ్యధికో దేవో న మయా సదృశోఽపి వా || 78 ||

దేవోత్తమః, అహం, అజరః, నిష్కలఙ్కః, నిరఞ్జనః, న, మత్తః, అభ్యధికః, దేవః, న, మయా, సదృశః, అపి, వా

'అహం' నేను **'దేవోత్తమః'** దేవతలలో శ్రేష్టుడను, **'అజరః'** ముసలితనం లేని వాడను, **'నిష్కలఙ్కః'** దోషరహితుడను, **'నిరఞ్జనః'** మాయారహితుడను/శుద్ధుడను. **'మత్తః'** నాకన్నా **'అభ్యధికః'** ఎక్కువ/శ్రేష్టమైన **'దేవః'** దేవత లేదు. **'మయా'** నాతో **'సదృశః'** సమానమైన **'అపి వా'** వాడు కూడా **'న'** లేడు.

मद्भक्तसदृशो लोके नास्ति नास्त्येव सर्वथा ।
मद्भक्त एव पुण्यात्मा धन्यो मद्भक्त एव हि ॥ 79

మద్భక్తసదృశో లోకే నాస్తి నాస్త్యేవ సర్వథా |
మద్భక్త ఏవ పుణ్యాత్మా ధన్యో మద్భక్త ఏవ హి || 79 ||

మద్భక్తసదృశః, లోకే, న, అస్తి, న, అస్తి, ఏవ, సర్వథా, మద్భక్తః, ఏవ, పుణ్యాత్మా, ధన్యః, మద్భక్తః, ఏవ, హి

'లోకే' లోకములో **'సర్వథా'** అన్నివిధాలా **'మద్భక్తసదృశః'** నా భక్తునితో సమానమైన వాడు **'న అస్తి న అస్తి ఏవ'** లేడు లేనే లేడు. **'మద్భక్తః ఏవ'** నా భక్తుడే **'పుణ్యాత్మా'** పుణ్యాత్ముడు. **'మద్భక్తః ఏవ'** నా భక్తుడే **'హి'** మరి **'ధన్యః'** ధన్యుడు.

मद्भक्ते पूजिते सम्यगहमेवास्मि पूजितः ।
मद्भक्तपूजनेनैव सन्तुष्टोऽस्म्यहमादरात् ।। 80

మద్భక్తే పూజితే సమ్యగహమేవాస్మి పూజితః |
మద్భక్తజనేనైవ సన్తుష్టోఽస్మ్యహమాదరాత్ || 80 ||

మత్ భక్తే, పూజితే, సమ్యక్, అహం, ఏవ, అస్మి, పూజితః, మత్ భక్తజనేన, ఏవ, సన్తుష్టః, అస్మి, అహం, అదరాత్

'మత్ భక్తే జనేన' నా భక్తుజనుల చేత **'సమ్యక్'** యథావిధిగా **'పూజితే'** పూజిస్తే **'అహం'** నన్ను **'పూజితః ఏవ'** పూజించినట్లే అవుతుంది. **'మత్ భక్తజనేన'** నా భక్తులను **'అదరాత్ ఏవ'** ఆదరమువలన **'అహం'** నేను **'సన్తుష్టః'** ప్రసన్నుడను **'అస్మి'** అవుతాను.

त्वया पूर्वभवे सम्यङ्मत्प्राप्त्यर्थं तपः कृतम् ।
तवैतज्जन्मविगमे मुक्तिरत्र भविष्यति ।। 81

త్వయా పూర్వభవే సమ్యఙ్మత్ప్రాప్త్యర్థం తపః కృతమ్ |
తవైతజ్జన్మవిగమే ముక్తిరత్ర భవిష్యతి || 81 ||

త్వయా, పూర్వభవే, సమ్యక్, మత్ ప్రాప్త్యర్థం, తపః, కృతమ్, తవ, ఏతత్, జన్మవిగమే, ముక్తిః, అత్ర, భవిష్యతి

'మత్ ప్రాప్త్యర్థం' నన్ను చేరుకోవడానికి **'త్వయా'** నీ చేత **'పూర్వభవే'** పూర్వ జన్మలలో **'తపః'** తపస్సు **'కృతమ్'** చేయబడినది. **'తవ'** నీ యొక్క **'ఏతత్'** ఈ **'జన్మవిగమే'** జన్మ అయిపోగానే **'అత్ర'** ఇక్కడ **'ముక్తిః'** ముక్తి **'భవిష్యతి'** జరుగుతుంది.

तवाप्यव्याहता भक्तिर्मयि तिष्ठति सर्वदा ।
सुखेन संवसात्रैव भिल्लाद्भीतिर्न ते ध्रुवम् ।। 82

తవాప్యవయాహతా భక్తిర్మయి తిష్ఠతి సర్వదా |
సుఖేన సంవసాత్రైవ భిల్లాద్భీతిర్న తే ధ్రువమ్ || 82 ||

తవ, అపి, అవయాహతా, భక్తిః, మయి, తిష్ఠతి, సర్వదా, సుఖేన, సంవస, అత్ర, ఏవ, భిల్లాత్, భీతిః, న, తే, ధ్రువమ్

'తవ' నీ యొక్క **'అవయాహతా'** అఖండితమైన **'భక్తిః'** భక్తి **'అపి'** కూడా **'సర్వదా'** ఎల్లవేళలా **'మయి'** నా యందు **'తిష్ఠతి'** ఉంటుంది. అందుకు **'అత్ర ఏవ'** ఇక్కడే **'సుఖేన'** సుఖముగా **'సంవస'** నివసించు. **'తే'** నీకు 'భిల్లాత్' భిల్లుడి వలన **'భీతిః'** భయము **'ధ్రువమ్'** నిశ్చయముగా **'న '** ఉండదు.

इति दत्त्वाऽभयं शम्भुः प्रीणयित्वा शिवार्चकान् ।
तत्रैवान्तर्दधे लिङ्गे श्रीमद्विश्वेश्वराभिधे ॥ 83

ఇతి దత్వాఽభయం శమ్భుః ప్రీణయిత్వా శివార్చకాన్ |

తత్రైవాన్తర్దధే లిఙ్గే శ్రీమద్విశ్వేశ్వరాభిధే || 83 ||

ఇతి, దత్వా, అభయం, శమ్భుః, ప్రీణయిత్వా, శివార్చకాన్, తత్ర, ఏవ, అన్తర్దధే, లిఙ్గే, శ్రీమద్విశ్వేశ్వరాభిధే

'శమ్భుః' శివుడు **'ఇతి'** అని **'అభయం'** అభయం **'దత్వా'** ఇచ్చి **'శివార్చకాన్'** శివుణ్ణి అర్చించే జనులని **'ప్రీణయిత్వా'** సంతోషింపచేసి **'శ్రీమద్విశ్వేశ్వరాభిధే'** శ్రీమద్విశ్వేశ్వరుడు అనే పేరు కలిగిన **'లిఙ్గే'** లింగములో **'తత్ర ఏవ'** అక్కడే **'అన్తర్దధే'** లీనమయిపోయాడు.

ईदृशः करुणासिन्धुर्वीरेशो भक्तवत्सलः ।
तद्दर्शनं कृतं पूर्वमनेन द्विजजन्मना ॥ 84

ఈదృశః కరుణాసింధుర్వీరేశో భక్తవత్సలః |

తద్దర్శనం కృతం పూర్వమనేన ద్విజజన్మనా || 84 ||

ఈదృశః, కరుణాసింధుః, వీరేశః, భక్తవత్సలః, తత్, దర్శనం, కృతం, పూర్వం, అనేన, ద్విజజన్మనా

'ఈదృశః' ఇటువంటి **'కరుణాసింధుః'** కరుణాసముద్రుడు **'భక్తవత్సలః'** భక్తవత్సలుడు **'వీరేశః'** వీరేశ్వరుడు. **'తత్ దర్శనం'** ఆయన దర్శనం **'అనేన'** ఈ యొక్క **'ద్విజజన్మనా'** ద్విజుని చేత **'పూర్వం'** మునుపు **'కృతం'** చేయబడినది.

इदं शरीरमेतस्य चरलिङ्गं न संशयः ।
शिवलिङ्गार्चको नित्यं पूर्वपूर्वभवेष्वयम् ॥ 85

ఇదం శరీరమేతస్య చరలిఙ్గం న సంశయః |

శివలిఙ్గార్చకో నిత్యం పూర్వపూర్వభవేష్వయమ్ || 85 ||

ఇదం, శరీరం, ఏతస్య, చరలిఙ్గం, న, సంశయః, శివలిఙ్గార్చకః, నిత్యం, పూర్వపూర్వభవేషు, అయమ్

'అయమ్' ఈ (నెమలి) **'పూర్వపూర్వభవేషు'** పూర్వజన్మలలో **'నిత్యం'** ఎల్లవేళలా **'శివలిఙ్గార్చకః'** శివలిఙ్గపూజాపరాయణుడు. **'న సంశయః'** సందేహము లేదు, **'ఏతస్య'** ఇతని **'ఇదం'** ఈ **'శరీరం'** శరీరము **'చరలిఙ్గం'** కదిలే లింగము.

भवद्भिरस्य शैवस्य पूजा कार्या विशेषतः ।
शिवः शैवार्चनादेव तुष्टो भवति सर्वथा ॥ 86

భవద్భిరస్య శైవస్య పూజా కార్యా విశేషతః |

శివః శైవార్చనాదేవ తుష్టో భవతి సర్వథా || 86 ||

భవద్భిః, అస్య, శైవస్య, పూజా, కార్యా, విశేషతః, శివః, శైవార్చనాత్, ఏవ, తుష్టః, భవతి, సర్వథా

'**భవద్భిః**' మీ చేత '**అస్య**' ఈ '**శైవస్య**' శివభక్తునియొక్క '**పూజా**' పూజ '**విశేషతః**' విశేషముగా '**కార్యా**' చేయబడాలి. '**శైవార్చనాత్ ఏవ**' శివభక్తులని పూజిస్తేనే '**శివః**' శివుడు '**సర్వథా**' అన్నివిధాలా '**తుష్టః**' సంతుష్టుడు '**భవతి**' అవుతాడు.

इत्युक्त्वा स पुनः स्रष्टा ससभासद्यथाविधि ।
शिवलिङ्गधिया तस्मै पूजां चक्रे मनोरमाम् ॥ 87

ఇత్యుక్త్వా స పునః స్రష్టా స సభాసద్యథావిధి |
శివలిఙ్గధియా తస్మై పూజాం చక్రే మనోరమామ్ || 87 ||

ఇతి, ఉక్త్వా, సః, పునః, స్రష్టా, సః, సభాసత్, యథావిధి, శివలిఙ్గధియా, తస్మై, పూజాం, చక్రే, మనోరమామ్

'**సః**' ఆ '**స్రష్టా**' బ్రహ్మ, '**ఇతి**' అని '**ఉక్త్వా**' చెప్పి '**పునః**' మళ్ళీ '**సః**' అతను/బ్రహ్మ '**సభాసత్**' సభాసదులతో '**యథావిధి**' యథావిధిగా '**శివలిఙ్గధియా**' అతణ్ణి శివలింగముగా భావించి '**తస్మై**' అతనికి '**మనోరమామ్**' రమణీయమైన '**పూజాం**' పూజని '**చక్రే**' చేసెను.

इन्दीवरेश्वरक्षेत्रमीदृशं सर्वकामदम् ।
शैवेन्द्रैःसर्वदा सेव्यं भुक्तिरूपफलार्थिभिः ॥ 88

ఇన్దీవరేశ్వరక్షేత్రమీదృశం సర్వకామదమ్ |
శైవేన్ద్రైః సర్వదా సేవ్యం భుక్తిరూపఫలార్థిభిః || 88 ||

ఇన్దీవరేశ్వరక్షేత్రం, ఈదృశం, సర్వకామదమ్, శైవేన్ద్రైః, సర్వదా, సేవ్యం, భుక్తిరూపఫలార్థిభిః

'**ఇన్దీవరేశ్వరక్షేత్రం**' ఇన్దీవరేశ్వరం అనే క్షేత్రం '**ఈదృశం**' ఇలాంటి '**సర్వకామదమ్**' అన్నికోరికలనీ తీర్చేది. '**భుక్తిరూపఫలార్థిభిః**' అన్ని రకముల ఫలములని కోరే '**శైవేన్ద్రైః**' శివభక్తులచేత '**సర్వదా**' ఎల్లవేళలా '**సేవ్యం**' సేవించదగినది.

त्वयाप्यत्रैव सततं स्थातव्यं शिवमन्दिरे ।
काशीत्यागो न कर्तव्यो मोक्षेच्छा यदि सर्वथा ॥ 89

త్వయాప్యత్రైవ సతతం స్థాతవ్యం శివమన్దిరే |
కాశీత్యాగో న కర్తవ్యో మోక్షేచ్ఛా యది సర్వథా || 89 ||

త్వయా, అపి, అత్ర, ఏవ, సతతం, స్థాతవ్యం, శివమన్దిరే, కాశీత్యాగః, న, కర్తవ్యః, మోక్షేచ్ఛా, యది, సర్వథా

'**సర్వథా**' అన్నివిధాలా '**మోక్షేచ్ఛా**' మోక్షము కావాలి అనే కోరిక '**యది**' ఉన్నట్లైతే '**త్వయా**' నీచేత '**అపి**' కూడా '**అత్ర ఏవ**' ఇక్కడే '**శివమన్దిరే**' ఈ శివాలయంలో '**సతతం**' ఎల్లప్పుడూ '**స్థాతవ్యం**' ఉండబడవలయును. '**కాశీత్యాగః**' కాశీ వదిలి వెళ్ళడం అనేది '**న కర్తవ్యః**' చేయకూడదు.

कल्याणनिलया नित्यमन्नपूर्णा वरानना ।
मृष्टमन्नं यथेच्छं सा दास्यत्येव न संशयः ॥ 90

కల్యాణనిలయా నిత్యమన్నపూర్ణా వరాననా |

మృష్టమన్నం యథేచ్ఛం సా దాస్యత్యేవ న సంశయః || 90 ||

కల్యాణనిలయా, నిత్యం, అన్నపూర్ణా, వరాననా, మృష్టం, అన్నం, యథేచ్ఛం, సా, దాస్యతి, ఏవ, న, సంశయః

'కల్యాణనిలయా' మంగళాలకి ఆశ్రయమైన, **'వరాననా'** అందమైన ముఖము కలిగిన, **'అన్నపూర్ణా'** అన్నాన్ని ప్రసాదించే దేవి **'సా'** ఆమె **'నిత్యం'** ఎల్ల వేళలా **'మృష్టం'** మధురమైన **'అన్నం'** అన్నము **'యథేచ్ఛం ఏవ'** ఇచ్ఛానుసారం **'దాస్యతి'** ఇస్తుంది **'సంశయః న'** సందేహం లేదు.

इति तद्वचनं श्रुत्वा ततः सन्तुष्टमानसः ।
उवास काश्यामनिशं स तपश्चरणे रतः ॥ 91

ఇతి తద్వచనం శృత్వా తతః సన్తుష్టమానసః |

ఉవాస కాశ్యామనిశం స తపశ్చరణే రతః || 91 ||

ఇతి, తత్, వచనం, శృత్వా, తతః, సన్తుష్టమానసః, ఉవాస, కాశ్యాం, అనిశం, సః, తపశ్చరణే, రతః

'సః' అతడు **'ఇతి'** అని **'తత్ వచనం'** ఆ మాట **'శృత్వా'** విని **'తతః'** అప్పుడు 'సన్తుష్టమానసః' ప్రసన్నచిత్తుడై **'తపశ్చరణే'** తపస్సు చేయడానికి **'రతః'** ఆసక్తుడై **'అనిశం'** ఎల్లవేళలా **'కాశ్యాం'** కాశిలో **'ఉవాస'** ఉండసాగెను.

कालेन स मृतोऽत्रैव ज्ञानवापीतटे शुभः ।
तस्मै मुक्तिरियं दत्ता शैवमन्त्रोपदेशतः ॥ 92

కాలేన స మృతోఽత్రైవ జ్ఞానవాపీతటే శుభః |

తస్మై ముక్తిరియం దత్తా శైవమన్త్రోపదేశతః || 92 ||

కాలేన, సః, మృతః, అత్ర, ఏవ, జ్ఞానవాపీతటే, శుభః, తస్మై, ముక్తిః, ఇయం, దత్తా, శైవమన్త్రోపదేశతః

'సః' అతడు (ఆ నెమలి) **'శుభః'** పవిత్రుడు **'కాలేన'** మరణసమయం వచ్చినప్పుడు **'అత్ర ఏవ'** ఇక్కడే **'జ్ఞానవాపీతటే'** జ్ఞానవాపీతీరములో **'మృతః'** మరణించెను. **'తస్మై'** అతనికి (ఆ నెమలికి) **'శైవమన్త్రోపదేశతః'** శివమంత్రాన్ని ఉపదేశించి **'ఇయం ముక్తిః'** ఈ ముక్తిని **'దత్తా'** ఇచ్చాను.

वीरेश्वरस्थानमिदं मनोज्ञं
ज्ञानप्रदं शैवजनाभिसेव्यम् ।
ततो मयूरोऽपि विहाय दुःख-
मुवास वीरेशकृपाकटाक्षात् ॥ 93

వీరేశ్వరస్థానమిదం మనోజ్ఞం

జ్ఞానప్రదం శైవజనాభిసేవ్యమ్ |

తతో మయూరోఽపి విహాయ దుఃఖ-

ముమాస వీరేశకృపాకటాక్షాత్ || 93 ||

వీరేశ్వరస్థానం, ఇదం, మనోజ్ఞం, జ్ఞానప్రదం, శైవజనాభిసేవ్యం, తతః, మయూరః, అపి, విహాయ, దుఃఖం, ఉవాస, వీరేశకృపాకటాక్షాత్

'ఇదం' ఈ **'వీరేశ్వరస్థానం'** వీరేశ్వరుని ఆలయం **'మనోజ్ఞం'** మనస్సుకి ఆహ్లాదాన్ని ఇచ్చేది **'జ్ఞానప్రదం'** జ్ఞానాన్ని ప్రసాదించేది, **'శైవజనాభిసేవ్యం'** శివభక్తులచేత సేవించదగినది. **'తతః'** అందుకు **'వీరేశకృపాకటాక్షాత్'** వీరేశుని అనుగ్రహమువలన **'మయూరః'** నెమలి **'అపి'** కూడా **'దుఃఖం'** దుఃఖాని **'విహాయ'** వదిలి **'ఉవాస'** ఉండెను.

।। इति श्रीशिवरहस्ये सप्तमांशे काशीमाहात्म्ये
वीरेश्वरेतिहासकथनं नाम
नवमोऽध्यायः ।।

|| ఇతి శ్రీశివరహస్యే సప్తమాంశే కాశీమాహాత్మ్యే
వీరేశ్వరేతిహాసకథనం నామ
నవమోఽధ్యాయః ||

శివుడు పార్వతితో చెపుతున్నాడు......

శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ

"ఓ! అంబిక! నేను మరొక శ్రోత్రానందకరమైన, పరమమైన, ఉత్కృష్టమైన, పవిత్రమైన, మరియు పాపాలని నాశనం చేసే శక్తిని కలిగిన కథని చెపుతున్నాను, దీనిని నువ్వు ప్రయత్నంతో సావధానముగా శ్రద్ధగా విను. పూర్వం ఒక శ్రేష్టుడైన ద్విజుడు పూర్వజన్మలలో చేసిన తపస్సు వలన కాశికి చేరి, అక్కడ అర్చించదగిన నన్ను (అంటే ఈశ్వరుణ్ణి) శాస్త్రము చెప్పిన నియమాలతో పూజ చేసి, ఆ దీనుడు ఒక రోజు అంతా ఆకలితో ఉండి, సూర్యాస్తమయం అయేసరికి రమ్యమైన వీరేశ్వరాలయంలో నిద్రించడానికి ఉపక్రమించాడు. అక్కడ అతడు, రత్నములతో నిర్మించిన స్తంభములతో శోభాయమానముగా వివిధమణులతో పొదగబడి ప్రకాశిస్తున్న మనోరమ్యమైన, రమణీయమైన శివమందిరాన్ని చూసాడు. ఓ! వరవర్ణిని! ఈ ద్విజుడు, లింగార్చన పట్ల ప్రీతి ఉన్న, శివభక్తులలో శ్రేష్టుడైన, శరీరానికి భస్మము రుద్రాక్షలని కూడా ధరించిన ఒకానొక శివభక్తుని ఆ మందిరంలో చూసాడు.

ఆ ద్విజాధీశుడు, అక్కడ ఉన్న ఆ మహాశివభక్తుని నమస్కరించి,

ద్విజాధీశ ఉవాచ

"ఓ విప్రశ్రేష్టుడా! శ్రీమంతుడా! కాశీవాసం పట్ల ఆసక్తి కలిగినవాడా! పాపరహితుడా! ఈ కాశీక్షేత్రము యొక్క మాహాత్మ్యం ఏమిటి? ఏ దేవుడు పూజ్యుడు? మరియు ఎవరు ప్రభువు? ఈ లింగము యొక్క మాహాత్మ్యం ఏమిటి ? మరియు ఈ ఈశ్వరునియొక్క పేరు ఏమిటి? ఇది నా చేత అడగబడుతున్నది, కావున బాగా ఆలోచించి ఆదరభావంతో తెలియచేయు", అని సుందరమైన మనోహరమైన, శివభక్తులకు ఇష్టమైన వాక్యములని పలికెను.

అప్పుడు అక్కడ ఉన్న శైవద్విజుడు చెపుతున్నాడు –

శైవ ద్విజ ఉవాచ

"ఇందీవరేశ్వడు అనే పేరు కలిగిన ఆ లింగము, మంగళాలని శుభాలని ఇస్తుంది. ఈ లింగం విశ్వేశ్వరుని ఆత్మస్వరూపం మరియు సర్వపాపములని, ఆ పాపముల వలన కలిగే భయాన్ని పోగొడుతుంది."

పూర్వం ఒకప్పుడు ఇక్కడే పంచ అగ్నులు చుట్టూ ఉండగా, ఒక్క పాదం మీద నిలబడి ఒక బ్రహ్మకల్పకాలం బహువిధములుగా విష్ణువు చేత ఘోరమైన తపస్సు చేయబడినది. శుద్ధమైన నిర్మలమైన రమ్యమైన జలములతో నిండి ఉన్న ఒక కుండము ఇక్కడ ఉన్నది. దాని జలములలో స్నానము చేసినంతమాత్రాననే మనుష్యులు ఉత్తమ స్థానం అనగా మోక్షాన్ని పొందుతారు. పూర్వం ఒకానొక నీచమైన బ్రాహ్మణుడు, ఈ మనోహరమైన కుండములో స్నానము చేసి ఈ మహాలింగాన్ని చూసి మరియు ప్రణామాలు చేసి, తరవాత అతడు కాశీని విడిచి తన ఊరికి వెళ్ళిపోయాడు. అలా

శి
వ
ఉ
వా
చ
-
శి
వ
ఉ
వా
చ
-
శి
వ
ఉ
వా
చ
-
శి
వ
ఉ
వా
చ
-
శి
వ
ఉ
వా
చ

వెళ్ళినవాడు తన ఊరిలో బ్రహ్మహత్య ఇత్యాది పాతకములను చేసాడు. అక్కడ అలా ఉన్న ఆ ద్విజధముడు, ఒకప్పుడు పాముచేత కాటువేయబడి భూమిమీద పడుతూ (క్రిందపడుతూ) ఓ! కాశీవిశ్వేశ్వరా! అని అంటూ ప్రాణములను విడిచెను (మరణించెను). అప్పుడు క్రూరులైన యమభటులు ఆ ద్విజాధముణ్ణి బంధించి యముని దగ్గరకి తీసుకువెళ్ళిరి.

అతణ్ణి అంటే ఆ ద్విజాధముణ్ణి చూసి, న్యాయనిష్ఠుడైన యమధర్మరాజు

యమ ఉవాచ

"ఇతనిచే ఏ పుణ్యము లేదా పాపకర్మ చేయబడినదో వివరించు. చేసిన పాపములను అనుసరించి ప్రయత్నపూర్వకముగా మనచేత దండించదగినవాడు అవుతాడు" అని చిత్రగుప్తునితో పలికెను.

ఇలా ఆ మాటలని విని విచక్షణకలిగిన చతురుడైన కుశలుడైన చిత్రగుప్తుడు, పూర్వము అతడు చేసిన పాపాలని, వీరేశకుణ్డములో చేసిన స్నాన వృత్తాంతము, వీరేశుని దర్శన వృత్తాంతము, మరియు మరణసమయులో ఆ ద్విజాధముడు చేసిన వీరేశ్వరునిస్మరణం కాశీస్మరణము గురించి యమునికి చెప్పెను. వీరేశదర్శనము ఇత్యాది విషయాలను యముడు స్మరించి / తలచుకుని అటుతరవాత ఆ ద్విజాధమునికి ప్రదక్షిణ చేసి మరియు సాష్టాంగ ప్రణామము చేసి, శుద్ధమైన నిర్మలమైన మంగళకరమైన అమూల్యమైన రత్నములతో పొదగబడిన ఆసనంపై కూర్చోపెట్టి, ఆదరంగా శ్రద్ధగా అర్ఘ్యం పాద్యం ఇత్యాదులతో పూజించాడు.

అప్పుడు ఆ ద్విజాధముడు యమసభలో ఉన్న అందరి చేత కూడా పూజింపబడ్డాడు. యముని సేవకుల చేత కూడా అర్చింపబడ్డాడు, చిత్రగుప్తుని చేత కూడా అర్చింపబడ్డాడు.

తరవాత అతడు (ఆ ద్విజాధముడు) ఇన్ద్రలోకానికి వెళ్ళెను. అక్కడ దేవేంద్రుడి చేత కూడా పూజింపబడెను. తరవాత అతడు విమానాన్ని ఎక్కి బ్రహ్మలోకానికి వెళ్ళెను.

జ్ఞానులలో శ్రేష్ఠుడైన బ్రహ్మదేవుడు, వచ్చిన అతణ్ణి (ఆ ద్విజాధముణ్ణి) బాగాచూసి, ఆయన (బ్రహ్మ) సభనుంచి లేచి మరియు సాష్టాంగప్రణామము చేసెను. రమ్యమైన మనోహరమైన రత్నమయమైన ఆసనముపైన ఆ ద్విజుణ్ణి భక్తిశ్రద్ధలతో కూర్చోపెట్టి, మిక్కిలి ఆదరముతో పూజించెను. తరవాత వినమ్రులైన తలలువంచినమస్కరిస్తున్న బ్రహ్మసభలో ఉన్నవారు, "ఇతను ఎవరు?" అని బ్రహ్మగారిని ఆదరముగా ప్రశ్నించారు.

శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ

అప్పుడు బ్రహ్మగారు చెపుతున్నారు –

బ్రహ్మ ఉవాచ

"పూర్వం ఇతని చేత కాశీ చూడబడినది, మరియు విశ్వేశ్వరుడు పూజింప బడినాడు. వీరేశకుణ్డములో స్నానం చేయడం మరియు ఆనందముతో వీరేశ్వరుని చూడడం జరిగినది. ఇతడు ప్రాణం పోయే ముందు కాశీని స్మరించాడు. వీరేశ్వరుని కూడా పూర్వము స్మరించాడు. అందువలన ఇతడు యముని చేత, ఇంద్రుని చేత మరియు నా చేత కూడా బాగా పూజింపబడ్డాడు. దేవతల గణనని అనుసరించి యనభైయుగాలకాలం అంతా ఈ ద్విజాధముడు ప్రతిరోజ నా చేత బాగా/యథావిధిగా పూజింపబడుతూ ఇక్కడే ఉంటాడు. దాని తరవాత ఈ విప్రుడు భూలోకంలో పుడతాడు. పుట్టుకతోనే ఐశ్వర్య సంపన్నుడు అవుతాడు. వేదమును శాస్త్రములను అధ్యయనం చేసే అవతరిస్తాడు. శ్రేష్ఠమైన తత్వజ్ఞానాన్ని పొంది తరవాత అతడు కాశీకి వెళతాడు. కాశీలో న్యాయముగా సంపాదించిన సంపదలతో దేవతలను బ్రాహ్మణులను సంతుష్టులని చేసి, తరవాత అన్నీ త్యజించి, ఉపవసిస్తూ జితేన్ద్రియుడై అదేపనిగా పంచ-అగ్నులమధ్య ఉంటూ లిఙ్గపూజాపరాయణుడై సాధన చేస్తాడు. నియమబద్ధుడై వ్రతములను ఆచరిస్తూ మౌనముగా ఒక్కటే పాదముమీద నిలబడి ఆరుకోట్లయుగాల కాలం తపస్సుని ఆచరిస్తాడు. తరవాత శుద్ధుడై శివానుగ్రహం చేత శివునితోడపై ఎక్కి శివసంబధమైన పఞ్చాక్షరాన్ని ఉపదేశపూర్వకంగా పొంది ముక్తిని పొందుతాడు."

ఇలా ఆ వివరణని విని అక్కడ బ్రహ్మసభలో వారందరూ అతణ్ణి యథావిధిగా నమస్కరించి ఉచితముగా పూజించారు. అప్పుడు అలా అడగబడిన సభాసదులని ఉద్దేశించి బ్రహ్మచేత మరొక ఆనందకారిణి అయిన, మరియు మిక్కిలి ఆశ్చర్యకరమైన, వినివలసిన కథ, చెప్పబడినది.

బ్రహ్మదేవుడు చెపుతున్నాడు –

బ్రహ్మ ఉవాచ

ఒకప్పుడు, శివభక్తులకు పియమైనవాడు సర్వదా లింగార్చనపై ప్రీతి కలిగినవాడు శాంతచిత్తము కలిగిన వాడు, మనస్సుని వశం చేసుకున్న ఒకానొక శివభక్తుడు వీరేశ్వర-ఆలయంలో ఉండేవాడు. అతడు పంచాగ్నులమధ్య ఉంటూ, పంచాక్షర జపం చేస్తూ, తన ఆత్మని పంచతత్త్వములో లీనం చేసి, పంచతత్వములలో స్వస్వరూపాన్ని నిలిపి, జితేంద్రుడయ్యాడు. అతని దగ్గర ఒకానొక మయూరచ్ఛత్ర అనే పేరుగల నెమలి అమృతముతోసమానమైన వీరేశకుణ్డములో ఉన్న నీళ్ళని తాగి, పొడవైన తన పిఞ్ఛముతో ప్రతిరోజూ దేవలయములో ఉన్న దుమ్ముకణములని శుభ్రముచేస్తూ వీరేశ్వరుని చూస్తూ నివసించెను. అప్పుడు ఒకానొక సమయంలో అక్కడికే ఒకానొక

శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ

బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ

వ్యాధుడు/బోయవాడు వచ్చెను. ఆ నెమలి ఆ బోయవాణ్ణి చూసి భయములో ఏడుస్తూ మరియు దూరముగా వెళ్ళెను.

మయూర ఉవాచ

"దుష్టుడు ప్రాణాంతకుడు/ప్రాణాలు తీసేవాడు వచ్చాడు, అయ్యో కాశీ నా చేత విడువబడుతున్నది ఏమి చేయాలి ! ఎక్కడికి వెళ్ళేది ! ప్రాణం పోయినా కూడా ఈ కాశీ ఎల్లప్పుడూ మనుషుల చేత విడువ రాదు. అలాంటి ఈ కాశీ నాచేత విడువబడుతున్నది. నేను ఏమి చేసేది. ఏ కాశీ అనేక జన్మల తపస్సు ఫలితముగా లభించినది, అలాంటి శివస్వరూపిణీ ఈ కాశీ దురదృష్టముచేత విడువబడుతున్నది. నేను ఏమి చేసేది. ముక్తిని ప్రసాదించే రమ్యమైన సర్వపాపములనీ నశింపచేసే ఈ కాశీ దురదృష్టముచేత విడువబడుతున్నది. నేను ఏమి చేసేది, ఎక్కడికి వెళ్ళను ? పుణ్యములకి ఆశ్రయమై, అన్ని పీడలని భయములని నశింపచేసే కాశీ, మిక్కిలి పాపముల కారణము చేత విడువబడుతున్నది. నేను ఏమి చేసేది. అయ్యో! ఏమైనప్పటికీ ఈ కాశీ ముక్తిని కాంక్షించేవారిచేత విడువరాదు. అయినప్పటికీ ఇవ్వాళ పాపాత్ముడైన నా చేత ఈ కాశీ విడువబడుతున్నది. నాచేత బహువిధములుగా ఏవో దుష్టమైన పాపములు చేయబడినవి. అందుమూలాన విశ్వేశనగరీ అయిన కాశీ విడువబడుతున్నది, నేను ఏమి చేసేది. నా చేత కాశీ వియోగము కలుగటుకు తగిన ఏ అపరాధము చేయబడినది! దేనివలన నాకు ఆనన్దవనమునుండి వియోగము జరుగుతున్నది. ఇవ్వాళ శ్రీకాలభైరవని యొక్క కోపము పుట్టడం జరుగుతుంది. ఇంచుమించు నా చేత ఎప్పుడో దణ్డపాణి అర్చనము చేయబడలేదు. లేనిచో ఇవ్వాళ నాకు కాశీతో వియోగం ఎలా పుడుతున్నది ? లేనిచో ఇప్పుడు వీరేశ్వరుని వద్దనుండి వియోగం ఎలా జరుగుతున్నది. అయ్యో! కాశీనగరానికి ఈశ్వరా! మహాదేవా! దయాసముద్రుడా! కృపని చూపించు, రుద్రుని యొక్క వాసమైన ఈ చోటులో ఇవ్వాళ వియోగం నాచేత సహించలేనిది. ఓ! భక్తవత్సల! ఓ! విశ్వేశ! అందరిచేత నమస్కరింపడేవాడా! ఓ! జగత్ప్రభో! కాశీనివిడువలసినందుకు వస్తున్న దుఃఖాన్ని తప్పకుండా నివారించు! హే వీరేశ! దయాసముద్రుడా! హే భక్తజనులపట్ల వత్సల్యము కలిగిన వాడా! నా యొక్క అపరాధములు క్షమించదగినవి. కాశీలో ఎల్లప్పుడూ నివాసం ఇవ్వు/ అనుగ్రహించు! హే! వీరేశ! అపరాధం చేసిన భక్తులను మహాత్ములు క్షమించడం తగినది, ఇలా ఆలోచించి నాకు కాశీవాసాన్ని ప్రసాదించు. ఓ! గౌరీశా! మస్సులో వాక్కులో శరీరములో చేసిన పాపములను క్షమించు. ఆనందవనములో ఎల్లప్పుడూ నివాసం ప్రసాదించు. ఓ! ఈశా! 'శివ'

శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ

బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ

మయూర ఉవాచ

అను పేరుకలిగిన వన అగ్ని వనములాగా వ్యాపించిన పాపములను క్షయించడం చేస్తుంది. మరి నా యొక్క పాపము ఎక్కడ ఉన్నది! అందుకు నాకు కాశీవాసాన్ని ప్రసాదించు! ఓ! అన్నాన్ని ప్రసాదించే దేవీ! ఓ! కృపతో నిండిన దేవీ! ఓ! పూర్ణ చంద్రునిలా శోభయామానంగా ఉన్న దేవీ! శివుని ప్రేయసీ! వెంటనే కాశీనివాసం అనే భిక్షని ఇవ్వు! ఇవ్వు! భక్తులపట్ల వాత్సల్యం కలిగిన దేవా! కరుణాసముద్రుడా! వీరేశా!” అని మయూరము విలపించెను.

అని విలాపముతో మాటాడుతున్న, నాలిక ఎండిపోయిన, శివభక్తులలో అత్యుత్తమంగా ఉన్న ఆ పక్షిని, ఆ నెమలిని చూస్తుండగానే, ఉత్తరముఖంగా కూర్చున్న శూలపాణి (శివుడు) శ్రీవిశ్వేశ్వరుడు (వీరేశ్వరుడు) చేరదీసి శ్రవణయోగ్యమైన ఆర్తినిహరించే మాటని పలికెను.

విశ్వేశ్వర ఉవాచ

“ ఓఓ! నెమలీ! ఏడవకు! ఏడవకు! భయాన్ని త్యజించు నీకు అభయాన్ని ఇస్తాను ఎప్పుడూ దుఃఖపడకు. ఈ వేటగాడు తన జాతికి తగిన ధర్మాన్ని అవలంబించి ధనుస్సుని తీసుకుని, చేతిలో/భుజము మీద ధరించి ఉన్నాడు. హింసని ఎప్పటికీ చేయడు. పుణ్యకర్మలలో ఆసక్తి కలిగిన మనుషులు కాశీలో ధర్మాన్ని ఆచరించడానికి వస్తారు. అంతేకానీ అధర్మంకోసం హింసకోసం మరియు శోకాన్ని కలిగించడానికి మాత్రము కాదు. ఓ! నెమలి రాజా! అందుకు దుఃఖం పడవద్దు, శోకపడవద్దు. ఇక్కడ కాశీలోనే ధర్మమార్గములో ఎల్లవేళలా సుఖముగా నివసించు. కాశీలో ఏ ఒక్క ప్రాణికైనా దుఃఖాన్ని ఇచ్చే మనిషి, చంద్రతారకలు ఉన్నంత కాలం ఘోర నరకానికి వెళతాడు (నరకంలో ఉంటాడు). కాశీలో కదిలేవి-కదలనివి లింగములు చాలా ప్రకారములుగా ఉంటాయి. వాటి అన్నిటియందు మనుష్యులచేత విధిపూర్వకముగా పూజ చేయబడాలి. అలాగే ఆ (శివభక్తుల) శరీరములు/దేహములు రమ్యమైన/మనోహరమైన స్వచ్ఛమైన దివ్యమైన కదిలే లింగాలు అని మహాత్ములచేత తెలుసుకోవలసినది. కిన్నరుడు, మానవుడు, యక్షుడు, గంధర్వుడు లేదా అమరుడు వాటికి(చరలింగాలకి/శివభక్తులకి) దుఃఖాన్ని కలిగించే ఎవరైనా కాని తగినవిధముగా యాతనలు పొందుతారు. శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే మానవుడు మలంలో క్రిమిలాగా పుడతాడు. ఆ పాపముచేత ఉత్తమమైన మానవ జన్మ ఖచ్చితంగా పొందబడదు. శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే సురుడు జనరహితమైన, అరణ్యములో, నీరు-గడ్డి లేని దేశంలో, నిశ్చయముగా పందిలాగా

శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ - శివ ఉవాచ

బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ - బ్రహ్మ ఉవాచ

శ్రీ విశ్వేశ్వర ఉవాచ

పుడతాడు. శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే కిన్నరుడు ఖచ్చితంగా అశుద్ధవవస్తువులని తినే నానా పుండ్లతో ఉన్న గాడిద శరీరముతో పుడతాడు. శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే యక్షుడు వనములో నక్కలాగా పుడతాడు. అలాగే శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే గంధర్వుడు నిశ్చయముగా రాబందులాగా పుడతాడు. శివభక్తులకి దుఃఖాన్ని ఇచ్చే దుర్మార్గుడైన మానవుడు దైవనిర్ణయం వలన కాశీలో మరణిస్తే అత్యంతమైన భయంకరమైన దుఃఖాన్నిచెంది చంద్రతారకలు ఉన్నంతకాలం ఉండిపోతాడు. శివభక్తుల నిర్మలమైన శరీరం శివాలయమని చెప్పబడుతున్నది. వారికి దుఃఖం ఇవ్వడం వలన నేను దుఃఖపడాతాను అనేదానిలో సందేహం లేదు. సర్వదేవతలలో శ్రేష్ఠుడైన నిత్యుడనైన నన్ను ఏ జనులు దుఃఖపరుస్తే, అలాంటి వాళ్ళు ఘోరమైన నరకంలో సర్వదా దుఃఖితుడై ఉంటాడు. ఎవరియందు నేను సంతుష్టుడనైతానో వాడే ధన్యుడు, వాడే ప్రవిత్రహృదయం కలిగినవాడు, వాడే లోకానికి గురువు, మరియు వాడే దేవతల చేత పూజించబడతాడు. ఎవరియందు నేను కోపంగా ఉంటానో అతడు మాత్రం యాతనలను అనుభవిస్తాడు, అతడు మాత్రం నరకానికి స్థానం అవుతాడు, అతడు మాత్రం భాగ్యహీనుడు అని తెలుసుకోవాలి. ఒకవేళ ఏ మానవుడు నన్ను వేరే దేవుడితో సమానముగా భావిస్తే, వాడు కూడా భయంకరమైన దారుణమైన నరకములో పడతాడు. నేను దేవతలలో శ్రేష్ఠుడను, ముసలితనం లేని వాడను, దోషరహితుడను, మాయారహితుడను/శుద్ధుడను. నాకన్నా ఎక్కువ/శ్రేష్ఠమైన దేవత లేదు. నాతో సమానమైన వాడు కూడా లేడు. లోకములో అన్ని విధాలా నా భక్తునితో సమానమైన వాడు లేడు లేనే లేడు. నా భక్తుడే పుణ్యాత్ముడు. నా భక్తుడే మరి ధన్యుడు. నా భక్తులను యథావిధిగా పూజిస్తే నన్ను పూజించినట్లే అవుతుంది. నా భక్తులను ఆదరించడంవలనే నేను ప్రసన్నుడను అవుతాను. నన్ను చేరుకోవడానికి నీ చేత పూర్వజన్మలలో తపస్సు చేయబడినది. నీ యొక్క ఈ జన్మ అయిపోగానే ఇక్కడ ముక్తి జరుగుతుంది. నీ యొక్క అఖండితమైన భక్తి కూడా ఎల్లవేళలా నా యందు ఉంటుంది. అందుకు ఇక్కడే సుఖముగా నివసించు. నీకు బిల్లుడి వలన భయము నిశ్చయముగా ఉండదు."

అని శివుడు అభయం ఇచ్చి, శివుణ్ణి అర్చించే జనులని సంతోషింపచేసి, శ్రీమద్విశ్వేశ్వరుడు అనే పేరు కలిగిన లింగములో అక్కడికక్కడే లీనమయిపోయాడు. ఇటువంటి కరుణాసముద్రుడు భక్తవత్సలుడు వీరేశ్వరుడు. ఆయన దర్శనం మునుపు ఈ యొక్క ద్విజుని చేత చేయబడినది. ఈ (నెమలి) పూర్వజన్మలలో ఎల్లవేళలా

శివ ఉవాచ

బ్రహ్మ ఉవచ

శివలిఙ్గపూజాపరాయణుడుగా ఉండేవాడు. సందేహము లేదు, ఇతని ఈ శరీరము కదిలే లింగము అని తెలుసుకో! మీ చేత ఈ శివభక్తుని యొక్క పూజ విశేషముగా చేయబడాలి. శివభక్తులని పూజిస్తేనే శివుడు అన్నివిధాలా సంతుష్టుడు అవుతాడు”.

అని చెప్పి, ఆ బ్రహ్మ, అతణ్ణి శివలింగముగా భావించి మళ్ళీ అతను/బ్రహ్మ సభాసదులతో కలిసి యథావిధిగా అతనికి రమణీయమైన పూజని చేసెను. ఇన్దీవరేశ్వరం అనే క్షేత్రం ఇలాంటి అన్నికోరికలనీ తీర్చేది. అన్ని రకముల ఫలములని కోరే శివభక్తులచేత ఎల్లవేళలా సేవించదగినది. అన్నివిధాలా మోక్షము కావాలి అనే కోరిక ఉన్నట్లైతే నీచేత కూడా ఇక్కడే ఈ శివాలయంలో ఎల్లప్పుడూ ఉండబడవలయును. కాశీ వదిలి వెళ్ళడం అనేది చేయకూడదు. మంగళాలకి ఆశ్రయమైన, అందమైన ముఖము కలిగి, అన్నాన్ని ప్రసాదించే దేవి, ఆమె ఎల్లవేళలా మధురమైన అన్నము ఇచ్ఛానుసారం ఇస్తుంది. ఇందులో సందేహం లేదు. అని ఆ మాట, అతడు (పక్షి) విని అప్పుడు ప్రసన్నచిత్తుడై, తపస్సు చేయడానికి ఆసక్తుడై, ఎల్లవేళలా కాశీలో ఉండసాగెను. అతడు (ఆ నెమలి) పవిత్రుడు, మరణసమయం వచ్చినప్పుడు ఇక్కడే జ్ఞానవాపీతీరములో మరణించెను. అతనికి (ఆ నెమలికి) శివమంత్రాన్ని ఉపదేశించి ఈ ముక్తిని ఇచ్చాను. ఈ వీరేశ్వరుని ఆలయం మనస్సుకి ఆహ్లాదాన్ని ఇచ్చేది జ్ఞానాన్ని ప్రసాదించేది, శివభక్తులచేత సేవించదగినది. అందుకు వీరేశుని అనుగ్రహమువలన నెమలి కూడా దుఃఖాని వదిలి ఉండెను.

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు

For suggestions/corrections please write to researchshivarahasyam@gmail.com